



# అక్షర రేఖ

తెలుగు దినపత్రిక

Simultaneously Published from Adilabad

RNI NO. TELTEL /2012/44706

బుధవారం 23 జూలై 2025 | Akshara Rekha Telugu Daily | వెల : రూ.2/- | సంపుటి : 13 | సంపుటి : 313 | పేజీలు : 8



## 1000 ఏళ్ల చోళ రాజధాని

- భారతీయ బాబిలోనియన్‌గా పేర్కొన్న చరిత్రకారులు
- నేటి నుంచి 5 రోజుల పాటు వేడుకలు
- గంగైకొండ చోళపురంలో బృహదీశ్వర ఆలయాన్ని తలపించే శివాలయం



## ఓటర్ల జాబితాపై స్తంభించిన పార్లమెంటు

- ఉభయసభల్లో విపక్షాల నిరసనలు
- చర్చ.. రచ్చ ద్వంద్వవైఖరి: ప్రభుత్వం
- "ఆపరేషన్ సిందూర్‌పై తొలుత చర్చ చేపట్టాలని సభా వ్యవహారాల సంఘం సమావేశంలో అంగీకారం కుదిరింది
- నిబంధనలకు విరుద్ధంగా నినాద ఫలకాలతో సభకు రావడం తగదు.


# నేడు ఢిల్లీకి సీఎం రేవంత్



- సాయంత్రం సోనియాగాంధీతో భేటీ
- సుదీర్ఘకాలం తరువాత కలుస్తున్న సీఎం
- గతేదాది మార్చి తరువాత మళ్లీ ఇప్పుడేకీలక అంశాలపై చర్చించే అవకాశం
- రేపు ఇండి కూటమి ఎంపీలతో.. ఏఐసీసీ సమావేశం
- బీసీల 42 శాతం రిజర్వేషన్లపై..పవర్ పాయింట్ ప్రజెంటేషన్

హైదరాబాద్

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం ఢిల్లీకి వెళ్లనున్నారు. రాష్ట్రంలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించే విషయంపై పార్టీ అధిష్టానంతో చర్చించనున్నారు. అలాగే రిజర్వేషన్ల పెంపు, ఆవశ్యకతను తెలుపుతూ ఇండి కూటమి ఎంపీలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. సాయంత్రం 5 గంటలకు ఏఐసీసీ కార్యాలయంలో ఈ సమావేశం నిర్వహించనున్నారు. రాష్ట్రంలోని పరిస్థితులు, సామాజిక వర్గాల వారీ వివరాలను - మిగతా2లో



## రాజీపడలేకే.. రాజీనామా?

- జస్టిస్ వర్మ అభిశంసన అంశమే కారణమా?
- అభిశంసనపై విపక్షాల నోటీసును సమ్మతించిన జగదీప్ ధన్‌ఖడ్
- ఆ నోటీసుకు ఓకే చెప్పడాన్ని జీర్ణించుకోని ప్రభుత్వం!
- ఆ కారణంగానే బీఏసీ భేటీకి నడ్డా, రిజిజు డుమ్మా
- వీళ్ల గైర్హాజరీతో ఆగ్రహంతో రాజీనామా చేసిన ధన్‌ఖడ్!

3లో




## స్థానిక పోరు.. కారు హుషారు!

- స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రచార ఎజెండా, అభ్యర్థుల ఎంపికపై కేసీఆర్ దిశానిర్దేశం
- సమన్వయ కమిటీల ఏర్పాటుపై కసరత్తు.. కీలక నేతలకు ప్రచార బాధ్యతలు
- పార్టీ విజయావకాశాలపై సర్వేలు.. 18కిపైగా జెడ్పీల్లో గెలుస్తామని అంచనాలు

## పథకాల అమల్లో కలెక్టర్లే కీలకం

- పథకాల ఫలాలు పేదలకు చేరేలా పటిష్ట చర్యలు తీసుకోవాలి
- సంక్షేమ హాస్టళ్లలో ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలి
- వారంలో ఒకరోజు అధికారులంతా హాస్టళ్లలో బస చేయాలి
- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రుల ఆదేశం
- సమీక్షలో పాల్గొన్న మంత్రులు పొంగులేటి, పొన్నం, కొండా, అడ్లూరి



హైదరాబాద్

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో జిల్లా కలెక్టర్లు ప్రధానపాత్ర పోషించాలని మంత్రులు చెప్పారు. ఆయా సంక్షేమ పథకాల ఫలాలు పేదలకు చేరేలా చర్యలు తీసుకోవాలని మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు.. వివిధ శాఖల ముఖ్య - మిగతా2లో



## కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురు దెబ్బ!

- 2018-19లో 199.15 కోట్ల విరాళాలపై పన్ను మినహాయింపు విషయంలో చుక్కెదురు
- గడువు ముగిశాక రిటర్న్ దాఖలు చేశారు.. తద్వారా ఐటీ చట్టాన్ని పార్టీ ఉల్లంఘించింది
- ఆదాయపన్ను అప్పిలేట్ ట్రిబ్యునల్ వ్యాఖ్యలు



## బ్రిటిష్ ఫైటర్ జెట్ ఎగిరింది!

- ఎట్టకేలకు బ్రిటన్‌కు...
- సాంకేతిక లోపంతో నెలకుపైగా కేరళలో నిలిపివేత
- కీలక హైడ్రాలిక్ వ్యవస్థ వైఫల్యంతో యుద్ధవిమానం ఎగరలేకపోయింది.
- ప్రపంచంలోనే అత్యంత అధునాతనమైన, ఖరీదైన యుద్ధ విమానాల్లో ఒకటి.

## రాష్ట్ర ప్రభుత్వానికి ఆ అధికారం ఉందా

- ఆర్డినెన్స్ న్యాయపరంగా నిలుస్తుందా?
- బీసీ రిజర్వేషన్ల ఆర్డినెన్స్‌పై గవర్నర్ ప్రశ్నలు
- అడ్వకేట్ జనరల్‌తో జిష్ణుదేవ్ వర్మ సమావేశం
- రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని చట్టానికే సవరణ
- ఇది చట్టపరంగా ఉన్న హక్కేనన్న ఏజీ
- మరింత మంది నిపుణులతో ఆర్డినెన్స్‌పై చర్చిస్తున్న గవర్నర్.. త్వరలోనే నిర్ణయం!




హైదరాబాద్

బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన ఆర్డినెన్స్‌పై గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ కీలక సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ అడ్వకేట్ జనరల్ ఎ.సుదర్శన్‌రెడ్డితోపాటు మరికొందరితో మంగళవారం రాజ్‌భవన్‌లో ఆయన భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆర్డినెన్స్‌కు సంబంధించి కొన్ని కీలక ప్రశ్నలు, సందేహాలను గవర్నర్ లేవనెత్తినట్లు తెలిసింది. ఈ ఆర్డినెన్స్‌ను జారీ చేసే అధికార పరిధి రాష్ట్ర స్థాయిలో ఉందా? న్యాయపరంగా ఇది నిలుస్తుందా? అని ప్రశ్నించినట్లు - మిగతా2లో



## బీసీల 42 శాతం రిజర్వేషన్ల కోసం.. సీఎం నేతృత్వంలో ఢిల్లీకి బృందం

- పార్లమెంటులో బిల్లు ఆమోదం పొందేలా అన్ని పార్టీల మద్దతు కూడగడతాం
- ప్రధానిని, రాహుల్, ఖర్గేను కలుస్తాం
- రిజర్వేషన్ల అంశం కేంద్రం, రాష్ట్రం మధ్య సమస్య
- రాంచందర్‌రావు అర్థం చేసుకోలేదు
- బీసీలు, దళితులంటే ఆయనకు చిన్నచూపు: భట్టి

# డంపింగ్ యార్డుల మారిన. పెవిలియన్ గ్రౌండ్

**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ జూలై 22** శుభ్రం చేయాలంటున్న వాకర్స్ ఆహ్లాదకరంగా ఉండే ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ ఎగ్జిబిషన్ పుణ్యామాని డంపింగ్ యార్డ్ లా తయారైందని నడక సాదకులకు ఇబ్బంది కారంగ ఉందని ఈరోజు పెవిలియన్ గ్రౌండ్ నడక సంపాదకులు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఖమ్మం నగర పాలక సంస్థ నగర ప్రజలకు వాకింగ్, ఓపెన్ జిమ్, ఎక్సర్ సైజ్, వ్యాయామాలు చేసుకునేందుకు అనువుగా తక్షణమే పెవిలియన్ మైదానాన్ని శుభ్రపరచాలని కోరుతున్నారు. పెవిలియన్ గ్రౌండ్ నగర పాలక సంస్థ వివిధ రకాల వ్యాపార సంస్థలకు అద్దెకు ఇస్తున్నారే కానీ తర్వాత పెవిలియన్ గ్రౌండ్ శుభ్రత మరిచి పోతున్నారని అన్నారు. ప్రభుత్వం ప్రజలను ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతిరోజూ ఒక గంటసేపు వ్యాయామాలు చేయాలని చెప్తుంటే అందుకు నగర ప్రజలు నిత్యం పెవిలియన్ గ్రౌండ్ నందు వివిధ రకాల వ్యాయామాలు చేస్తున్నారని అటువంటప్పుడు పెవిలియన్ గ్రౌండ్ ను నగర పాలక సంస్థ ఎందుకు ఇలా డంపింగ్ యార్డ్ లా మారిందని మొరపెట్టుకుంటున్నా పత్రికల్లో కథనాలు వచ్చినా పట్టించుకోక పోవడాన్ని తీవ్రంగా నడక సాదకులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా నగర పాలక సంస్థ వారు పెవిలియన్ గ్రౌండ్ పై దృష్టి సారించి తక్షణం శుభ్రం చేయాలని పెవిలియన్ గ్రౌండ్ నడక సాదకులు కోరుతున్నారు. ఈ సందర్భంగా ఈరోజు ఉదయం నడక సాదకులు మంద వెంకటేశ్వర్లు, రావూరి శ్రీనివాస్, కొండమీద వెంకట్, గంగవరపు వీరభద్రం,మేడికల్ వెంకట్, మెడబోయిన రవి, పాటి. శ్రీనివాస్ తదితరులు



పెవిలియన్ గ్రౌండ్ శుభ్రతపై నగర పాలక సంస్థ నిర్లక్ష్యాన్ని విడనాడాలని డిమాండ్ చేశారు.

## సింగరావుపేట ప్రైమరీ స్కూల్ లో బోనాల పండగ



**అక్షర రేఖ న్యూస్ ప్రతినిధి జూలై 22 మంగళవారం** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం సింగరావుపేట గ్రామం లోని ప్రైమరీ స్కూల్ లో ప్రధాన ఉపాధ్యాయులు శోభ మేడం గారు, ఉపాధ్యాయులు శ్వేత మేడం మరియు అంగన్వాడీ మేడం అరుణ గారు అంగరంగ వైభవంగా బోనాల పండగను నిర్వహించడం జరిగింది. అమ్మవారు వేశాధారణ లో ఆకర్శించిన ప్రజ్ఞ మరియు పోతురాజు వేశాధారణ లో ఆకర్శించిన హేమంత్ మరియు రనదీప్. పండగ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు శోభ గారు బోనాల పండగ విశిష్టత గురించి విద్యార్థులకు చాలా బాగా క్రింది విదంగా చెప్పరు పండుగ విశేషాలు: బోనం:బోనం అంటే భోజనం అని అర్థం, ఇది అమ్మవారికి నైవేద్యంగా సమర్పించే ఆహారం. కుండలు:మహిళలు పాలు, బెల్లం, మరియు ఇతర పదార్థాలతో వండిన బోనంను మట్టి లేదా ఇత్తడి కుండలో ఉంచి, వేప ఆకులు, పసుపు, కుంకుమలతో అలంకరిస్తారు. ఊరేగింపు:మహిళలు ఈ కుండలను తలపై పెట్టుకుని, డప్పు చప్పుళ్లు, కోలాటాలు, ఇతర సాంప్రదాయ నృత్యాలతో ఊరేగింపుగా దేవాలయాలకు తీసుకెళ్లి అమ్మవారికి సమర్పిస్తారు. ఘటం: ఊరేగింపులో భాగంగా, ఒక ప్రత్యేకమైన కలశాన్ని (ఘటం) కూడా ఊరేగిస్తారు, ఇది అమ్మవారి స్వరూపంగా భావిస్తారు. రంగం: బోనాల పండుగలో రంగం అనేది ఒక ముఖ్యమైన కార్యక్రమం. ఈ కార్యక్రమం లో, ఒక మహిళ అమ్మవారి పేరు మీద భవిష్యత్తును గురించి చెబుతుందని నమ్ముతారు. బోనాల పండుగ, తెలంగాణా సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక. ఇది ప్రజల భక్తి, విశ్వాసాలకు, అలాగే ఐక్యతకు, సంతోషానికి చిహ్నంగా జరుపుకుంటారు.

## ప్రభుత్వ పాఠశాలలో, హాస్టల్ లలో అధికారుల తనిఖీలు

శానిటేషన్, మధ్యాహ్నం భోజన తయారీ పరిశీలన



**జనగామ జిల్లా/ అక్షర రేఖ) జూలై:22** ప్రతీ ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య తోపాటు మెనూ ప్రకారం పోషకాలు కలిగిన ఆహారం అందించాలన్న రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ప్రతి మంగళవారం మండల అధికారులు వారి పరిధిలో గల పాఠశాలలను, హాస్టల్ లను, అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించాలని ఆదేశాలు జారీ చేశారు ఈ నేపథ్యంలో.. జిల్లాలో ఉన్న అన్ని మండల తాసిల్దార్లు, ఎంపీడీవోలు వారి పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను, సంక్షేమ హాస్టల్ లను,అంగన్వాడీ కేంద్రాలను, కేజీవీబీ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా.. పాఠశాల లలో భోదన తీరును.. శానిటేషన్ ను, మెనూ ప్రకారం మధ్యాహ్నం భోజనం తయారవుతుందా లేదా అని మండల అధికారులు పరిశీలించారు. అలాగే వంట కి వాడుతున్న సామాగ్రి ని కూడా చూసి.. నాణ్యమైన సరుకులు, పరిశుభ్రమైన నీరు, తాజా కూరగాయలను మాత్రమే వంట కి ఉపయోగించాలని సూచించారు.. వర్షాకాల నేపథ్యంలో సీజనల్ వ్యాధులను దృష్టిలో పెట్టుకొని ప్రతీ పాఠశాల వద్ద పక్కాగా శానిటేషన్ ప్రక్రియ జరగాలన్నారు ప్రతి విద్యార్థి వ్యక్తిగత పరిశుభ్రత పాటించేలా ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలని సూచించారు

## ఖమ్మం నగరం పాలక సంస్థ 60 డివిజన్లో చెడిపోయిన కరెంటు పోల్స్ తీసి వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలి

. నాగుల్ మీరా సిపిఎం వన్ టౌన్ కార్యదర్శి.

**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ జూలై 22** .స్థానిక వన్ టౌన్ ప్రాంతం 39, 40 ,డివిజన్లో దుధిపిరి కొట్టం పద్మశాలి కమ్యూనిటీ హాల్ ఏరియా సంబంధిత సెంటర్లో హై వోల్టేజ్ లైటింగ్ ఏర్పాటు చేయాలి కూరపాటి శ్రీనివాస్ సిపిఎం ఖమ్మం డివిజన్ కమిటీ సభ్యులు స్థానిక వన్టౌన్ ప్రాంతం 39,40, డివిజన్ పరిధిలో సిపిఎం వన్ టౌన్ నాయకులు సందర్శించడం జరిగింది.. సిపిఎం ఖమ్మం డివిజన్ కమిటీ సభ్యులు కూరపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ దూదిపిరి కొట్టం పద్మశాలి కమ్యూనిటీ హాల్ ఏరియా సంబంధిత సెంటర్లో గతంలో ఉన్నటువంటి లైటింగ్ అక్కడ ఉన్నటువంటి వాతావరణ సరిపడా లైటింగ్ లేదని చెప్పారు లైటింగ్ సరిపడా లేనందున రాగా పోకలకు అంతరాయం కలుగుతుంది అని చెప్పారు ఇటీవలే వరుస దొంగతనాలు కూడా జరిగాయి కావున తక్షణమే దీనికి సంబంధించిన ఉన్నతాధికారులు సిబ్బంది చొరవ తీసుకొని పాత లైట్లు చిన్నగా ఉన్నా లైట్లను తీసివేసి పెద్ద లైటింగ్ ఎక్కువ కెపాసిటీ ఓల్టేజ్ వంటి లైటింగ్ ఏర్పాటు చేయాలని చెప్పారు దానివల్ల అక్కడ రాత్రి వేళలో సురక్షితమైన ప్రయాణం సాగుతుంది.. అని కొనియాడారు. అదేవిధంగా ముఖ్య అతిథిగా



వచ్చినటువంటి సిపిఎం వన్ టౌన్ కార్యదర్శి నాగులుమీరా మాట్లాడుతూ ఖమ్మం నగరంలో 60 డివిజన్లో ఇటువంటి కరెంటు లైటింగ్ సంబంధిత సమస్యలు ఎక్కడున్నా సరే తక్షణమే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు కరెంటు పోల్స్ పాతవి కూడా తీసివేసి కొత్తవి ఏర్పాటు చేయాలని కూడా చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం వన్ టౌన్ నాయకులు, ధనాలకోట రవికుమార్ ,కూరపాటి సతీష్, గంజి రవి, అమృత మల్లికార్జున్ ఊరుకొండ సురేష్, అజిత్, అమృత ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి. జిల్లా రాజకీయ విద్యా విభాగం బాధ్యులు బొడ పట్ల రవీందర్

సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీనివాస్



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్.అక్షర రేఖ న్యూస్ జూలై 22** సీజనల్ వ్యాధులు ప్రబల్కొండ చర్యలు తీసుకోవాలి రాజకీయ జిల్లా విద్యా విభాగం బాధ్యులు బోడ పట్ల రవీందర్, సిపిఎం ఖమ్మం 3 టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీనివాసరావు అన్నారు. ఈరోజు సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో త్రీ టౌన్ ప్రజాసంఘాల భవనములో స్టడీ సర్కిల్ జరిగింది. ఈ స్టడీ సర్కిల్ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమైంది ఈ వర్షాకాలంలో ఖమ్మం 3 టౌన్ లో అన్ని డివిజన్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని అలాగే వార్డులలో మెడికల్ హెల్త్ క్యాంపులు పెట్టాలని స్లం ఏరియాలలో మందులు పంపిణీ చేయాలని డ్రైనేజీలు ఎప్పటికప్పుడు తీయాలని వార్డులలో రోడ్లపై చెత్తాచెదారాన్ని వెంటనే తొలగించాలని ప్రజలను ఈ వర్షాకాలం అప్రమత్తంగా ఉండేటట్లు చేయాలని అలాగే ప్రజలందరూ కూడా వర్షాకాలంలో ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు బండారు. యాకయ్య, సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు కార్పొరేటర్ యర్రా గోపి, బండారు వీరబాబు, షేక్ హిమామ్, శీలం వీరబాబు, యర్రా రంజిత్, షేక్ బాబు,పోతురాజు జార్జి, చీకటిమల్ల శ్రీనివాసరావు, వేల్పుల నాగేశ్వరరావు, షేక్ మస్తాన్, పాశం సత్యనారాయణ, యర్రా నగేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ లక్ష్యాల సాధనకు అధికారులు సమన్వయంతో పనిచేయాలి



.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

భూ సమస్యల పరిష్కారానికి ప్రణాళికాబద్ధంగా చర్యలు

రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లో నాణ్యమైన భోజనం అందేలా చర్యలు

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక సమస్య లేకుండా చర్యలు

బ్లాక్ ప్లాంటేషన్ మొక్కల పెంపకానికి పటిష్ట కార్యాచరణ

**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ జూలై 22** ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై మంత్రులు నిర్వహించిన వీసి లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రభుత్వ లక్ష్యాల సాధనకు అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర బీసీ, రవాణా శాఖల మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లు సీఎస్ కే. రామకృష్ణారావులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంగళవారం లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. భూ భారతి చట్టం అమలు, రెసిడెన్షియల్ విద్యా సంస్థల నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక సరఫరా, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం, వన మహోత్సవం వంటి ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై మంత్రులు వీడియో సమావేశం ద్వారా సమీక్షిస్తూ కలెక్టర్ లకు పలు సూచనలు జారీ చేశారు. ఆగస్టు 15 నాటికి భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులో ప్రజల నుంచి భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిష్కరించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. వన మహోత్సవం కార్యక్రమం క్రింద జూలై నెలాఖరు నాటికి నిర్దేశిత లక్ష్యం మేరకు మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. రెసిడెన్షియల్ విద్యా సంస్థలలో విద్యార్థులకు అందించే ఆహార నాణ్యత పట్ల అప్రమత్తంగా ఉండాలని, పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మంత్రులు ఆదేశాలు జారీ చేశారు. 200 కోట్ల ప్రయాణాలు మహిళలు ఉచితంగా బస్సులలో చేసినందున బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా 97 బస్ డిపోలలో, 341 బస్ స్టేషన్లలో సంబరాలు ప్రత్యేక పిలుపునిచ్చారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, కామేపల్లి, ఇల్లందు, సింగరేణి మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక ఇబ్బంది ఉంటే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. సత్తుపల్లి మండలానికి ముల్కలపల్లి నుంచి ఇసుక తెచ్చుకునేలా సమన్వయంతో పని చేస్తామని అన్నారు. వీసీ అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో ఫుడ్ పాయిజన్ జరగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఖమ్మం జిల్లాలో రెసిడెన్షియల్ విద్యా సంస్థలను మండల ప్రత్యేక అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేసి భోజనం నాణ్యత ను తనిఖీ చేయాలని అన్నారు. ఒక చెక్ లిస్ట్ ప్రకారం అక్కడ అందించే భోజనానికి మార్కులు అందించాలని, ప్రతి వారం ఈ తనిఖీలపై రివ్యూ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. రెసిడెన్షియల్ విద్యా సంస్థలలో ఎట్టి పరిస్థితులు బయట ఫుడ్ అనుమతించడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. భూ భారతి పెండింగ్ దరఖాస్తులలో త్వరగా తీసుకోవాలని అన్నారు. ప్రతి మండలంలో ఏ రోజుకు ఎన్ని దరఖాస్తులు పరిష్కారం అవుతాయో షెడ్యూల్ తయారు చేయాలని, దీనిపై తహసిల్దార్ లతో ప్రత్యేకంగా వీసీ నిర్వహించాలని కలెక్టర్, అదనపు కలెక్టర్ రెవెన్యూను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక సమస్య ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకొని రావాలని కలెక్టర్, పీడీ హౌసింగ్ ను ఆదేశించారు. ఖమ్మం అర్బన్ మినహాయించి మిగిలిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ లబ్దిదారుల ఎంపిక పూర్తి చేయాలని అన్నారు. వన మహోత్సవం క్రింద జిల్లాలో గుర్తించిన బ్లాక్ ప్లాంటేషన్ స్థలాల లెవెలింగ్, గుంతల తవ్వకం పనులు, అవసరమైన మొక్కలు, స్థానిక ఎమ్మెల్యే,మంత్రి వర్యులచే మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలను ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నర్సరీలో ఉన్న ఎత్తైన మొక్కల లెక్కలు పక్కాగా తీయాలని అన్నారు. మన దగ్గర ఎన్ని ఎత్తైన మొక్కలు అందుబాటులో ఉన్నాయి, బయట నుంచి ఎంత ప్రొక్యూర్ చేసుకోవాలో రిపోర్ట్ అందించాలని అన్నారు. బ్లాక్ ప్లాంటేషన్ కోసం గుర్తించిన స్థలాలలో ఉన్న పిచ్చి మొక్కలు తొలగించాలని అన్నారు. పౌర సరఫరాల శాఖలో గన్ని బ్యాగుల రికన్సీలేషన్ పక్కాగా జరిగేలా చూడాలని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నూతన రేషన్ కార్డుల పంపిణీకోసం మంత్రివర్యులు, స్థానిక నాయకుల సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. ఖమ్మం జిల్లాలోని పాలేరు, వైరా, సత్తుపల్లి కు నూతనంగా మంజూరైన ఐటిఐ ఏటీసీ కేంద్రాల నిర్మాణానికి అనువైన స్థలాల ఎంపిక పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, డిఆర్డిఓ సన్యాసయ్య, డిపిఓ ఆశాలత, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతి బాయి, హౌసింగ్ పి.డి. శ్రీనివాస్, బిసి అభివృద్ధి అధికారి జి. జ్యోతి, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, డి.డబ్ల్యు.ఓ. కె. రాంగోపాల్ రెడ్డి, కార్మిక శాఖ, అటవీ, సంబంధిత శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వనమహోత్సవం

కుడకుడ గంగా దేవమ్మ గుడి

అడిషినల్ కలెక్టర్ డాక్టర్ పర్స రాంబాబు



**అక్షర రేఖ సూర్యపేట ప్రతినిధి** సూర్యాపేట కార్యక్రమంలో భాగంగా కుడ కుడ గంగా దేవమ్మ గుడి ప్రాంతంలో మొక్కలు నాటిన మున్సిపల్ ప్రత్యేక అధికారి మరియు జిల్లా అడిషినల్ కలెక్టర్ డాక్టర్ పర్స రాంబాబు ,ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ కమీషనర్ సిఎచ్. హన్మంతరెడ్డి, మున్సిపల్ డీ.ఇ .సత్యారావు, సానిటరీ ఇన్స్పెక్టర్ సరాగండ్ల శ్రీనివాస్ మున్సిపల్ సిబ్బంది యాదగిరి, వార్డ్ అధికారి రమేష్ వసుంధర ,వసీం, తదితరు పాల్గొన్నారు

## రేణుక ఎల్లమ్మను ఇరిగేషన్ అధికారి దంపతులు

– ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సన్మానం



**అక్షర రేఖ న్యూస్, జూలై 22, సిద్దిపేట ప్రతినిధి.** దుబ్బాక మండలం పెద్ద గుండవెల్లి గ్రామంలో శ్రీ రేణుకా మాత ఆలయాన్ని మంగళవారం ఆషాఢ మాసం సందర్భంగా ప్రత్యేకంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి, అమ్మవారికి ఇరిగేషన్ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి దంపతులు బోనాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గత కొన్ని సంవత్సరాలుగా అమ్మవారిని దర్శించుకోవడం జరుగుతుందని, కోరిన కోరికలను ఇచ్చే తెలిపారు. అదేవిధంగా మా కుటుంబ సభ్యులతో అమ్మవారిని దర్శించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని, అమ్మవారి ఫోటో ఇచ్చి సన్మానం చేయడం ద్వారా ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే విధంగా ఆలయ కమిటీ సభ్యులు ముందుకు వెళ్లడం పట్ల భక్తులు ఎక్కువ వచ్చే అవకాశం ఉందని ఆలయ కమిటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ రేణుక మాత ఆలయ కమిటీ చైర్మన్ ఏల్పుల మహేష్, తాజా మాజీ సర్పంచ్ సద్దిరాజు రెడ్డి, ఆశంగారి కిషన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 3వ తేదీన ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఉద్యోగ ఉపాధ్యాయ,పెన్షనర్ల ఆత్మీయ సమ్మేళనం




**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షరేఖ న్యూస్ జూలై 22** ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఉద్యోగ ఉపాధ్యాయ మరియు పెన్షనర్స్ సంక్షేమ సంఘం ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులతో నాయుడుపేట లోని బిబిఎం పాఠశాల నందు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అధ్యక్షులు ఎస్ విజయ మాట్లాడుతూ వచ్చేనెల ఆగస్టు మూడో తారీకున ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఉద్యోగులు ఉపాధ్యాయులు మరియు పెన్షనర్స్ అందరితో సమ్మేళనం జరగబోతుందని,ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి, పాలేరు ఎమ్మెల్యే పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, టిజిఏసి సెక్రెటరీ జనరల్ మరియు టీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు ఎదులాపురం మున్సిపల్ కమిషనర్, రూరల్ ఏసిపి, రూరల్ ఎమ్మార్వో , రూరల్ సిఐ, రూరల్ ఎంపీడీవో మొదలగు వారు హాజరవుతారని తెలియజేశారు.ఈ సందర్భంగా ఏదులాపురం మునిసిపాలిటీ పరిధిలో అవసరమైన మౌలిక సదుపాయాలు అనగా ఆట స్థలం, మినీ స్టేడియం, వాకింగ్ ట్రాక్, రైతు బజారు గ్రంథాలయం, సీసీ రోడ్ల నిర్మాణం,మిషన్ భగీరథ నీళ్లు, డ్రైనేజీ కాలువలు నిర్మాణం విద్యుత్ సమస్యల పరిష్కారం వంటి పలు విషయాలపై ఈ సమావేశంలో నందు చర్చించడం జరిగినదని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఎర్రమళ్ళ శ్రీనివాసరావు, కోశాధికారి మల్లయ్య , సహాధ్యక్షులు శోభనాయక్, ధరావత్ రాములు, శంకర్, కిషన్ నాయక్, ఆర్గనైజింగ్ కార్యదర్శి దేవయ్య, ప్రచార కార్యదర్శి పెరుమాళ్ళ శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు సాయిబాబా, మద్ది పుల్లయ్య , గుంటి మల్లికార్జున్, గౌరవ సలహాదారులు రాంనాయక్, జయపాల్ తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ ఫ్యూచర్ కేటీఆర్

**ప్రజాసేవకై జన్మించిన కారణజన్ములు**
**"గిఫ్ట్ ఏ స్మైల్" ద్వారా వేలాది మందికి చేయూత**
**విశ్వం హాల్ ఇక తెలంగాణ కమ్యూనిటీ భవన్**
**రామగుండం ప్రజల కోసం ఏ త్యాగానికైనా సిద్ధం**
**పోరాటం చేస్తాం... కేసులకు భయపడం**
**మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

**పెద్దపల్లి/ గోదావరిఖని: జూలై 22 (అక్షర రేఖ ప్రతినిధి)** తెలంగాణ ఫ్యూచర్ కేటీఆర్ అని రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు. ఈ మేరకు మంగళవారం మీడియా సమావేశం ఏర్పాటు చేసి కేటీఆర్ జన్మదినం సందర్భంగా పార్టీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా చేపట్టబోతున్న "గిఫ్ట్ ఏ స్మైల్" సేవా కార్యక్రమాలను వివరించారు. గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలోని విశ్వం కమ్యూనిటీ హాలును తెలంగాణ కమ్యూనిటీ భవన్ గా మారుస్తూ ఉచితంగా ప్రజలందరికీ అన్ని రకాల కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి అవకాశాన్ని కల్పిస్తూ రామగుండం నియోజకవర్గం ప్రజలకు అంకితం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చందర్ మాట్లాడుతూ...... ప్రజాసేవకై జన్మించిన కారణజన్ములు కల్వకుంట్ల తారక రామారావు అని ప్రశంసించారు. తెలంగాణ రాష్ట్రంలో పదేళ్ల పాలనలో సువర్ణ అధ్యాయాన్ని లిఖించిన కేటీఆర్ జన్మదినం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా రక్తదాన శిబిరాలు రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేయడం, అన్నదానం చేయడం మొక్కలు నాటడం, ఆర్థిక సహాయం, మందులు ఇతరత్రా సహాయ సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుడిగా రామగుండం పోరాట గడ్డపై నుంచి ఉద్యమాన్ని ఉధృతం చేసి రాష్ట్రాన్ని సాధించిన తర్వాత ఎమ్మెల్యేగా గెలిచి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామని, ప్రజా వసతులను కల్పించామని అన్నారు. రామగుండం ప్రజల కోసం ఏ త్యాగానికైనా సిద్ధం అని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి విషయంలో పోరాటం చేస్తాం... కేసులకు భయపడం అని స్పష్టం చేశారు. ఈ మీడియా సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు గోపు ఐలయ్య యాదవ్, బొడ్డు రవీందర్, కృష్ణవేణి, కవిత, వేణు, కోడి రామకృష్ణ, మెతుకు దేవరాజ్, దొమ్మేటి వాసు తదితరులు పాల్గొన్నారు.



# మనువాద విధానాలతో పెరుగుతున్న కుల ఆధిపత్య దౌర్జన్యాలు

**అన్ని రంగాల్లో అన్యాయానికి గురవుతున్నది దళితులే**
**సామాజిక అణిచివేత ను సమైక్యంగా ప్రతిఘటించాలి**
**కెవిపిఎస్ రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతుల ప్రారంభ ఉపన్యాసంలో డిఎస్ఎంఎం జాతీయ కార్యదర్శి బీవీ రాఘవులు**

**అక్షర రేఖ సూర్యాపేట ప్రతినిధి** కేంద్ర బీజేపీ మనువాద విధానాలతో దేశంలో అట్టడుగు వర్గాలకు అన్యాయం జరుగుతుందని, కుల దౌర్జన్యాలు పెరిగిపోతున్నాయని, ప్రత్యేకించి బిజెపి పాలిత రాష్ట్రాలలోని యూపీ మధ్యప్రదేశ్ రాజస్థాన్ వంటి రాష్ట్రాలలో దుర్మార్గమైన దాడులు దళితులు ఎదుర్కొంటున్నారని కుల దురహంకారులే భయపడే విధంగా అట్టడుగు వర్గాల్లో ప్రతిఘటన చైతన్యం పెరగాలని దళిత్ శోషణ్ ముక్తి మంచ్ (డిఎస్ఎంఎం) జాతీయ కార్యదర్శి బీవీ రాఘవులు అన్నారు . మంగళవారం సూర్యాపేట స్టార్ బాంకెట్ హాలులో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) రాష్ట్రస్థాయి సామాజిక శిక్షణా తరగతులను ఆయన ప్రారంభించారు. ఈ తరగతుల ప్రారంభ సూచకంగా కెవిపిఎస్ జెండాను కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తప్పెట్ల స్కైలాబ్ బాబు ఆవిష్కరించారు అనంతరం జరిగిన ప్రారంభసభకు కేవీపీఎస్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి కోట గోపి అధ్యక్షత వహించారు ముఖ్యఅతిథిగా హాజరైన బీవీ రాఘవులు మాట్లాడుతూ దక్షిణాది రాష్ట్రాల కంటే రెట్టింపు స్థాయిలో ఉత్తరాది రాష్ట్రాలలో దళితులపై దౌర్జన్యాలు పెట్రేగిపోతున్నాయని చెప్పారు అంబేద్కర్ వ్రాసిన భారత రాజ్యాంగాన్ని అంగీకరించని మనువాద పాలకులు దేశాన్ని ఏలుతున్నారని చెప్పారు అందుకు ఆ రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి కుట్రలు చేస్తున్నారని చెప్పారు మనువాద సమర్థకులందరూ కుల వ్యవస్థను దోపిడీని రక్షించే వాళ్లేనని చెప్పారు మనువాద ధర్మం సనాతన ధర్మం ఎడమ చేయి కుడి చేయి లాంటిదని అన్నారు భూమి రిజర్వేషన్లు ప్రకృతి వనరులు అట్టడుగు వర్గాలకు దక్కకుండా కేవలం కుల సమస్య విడిగా పరిష్కారం కాదన్నారు. ఖాళీ కంచం ముందు పెట్టి తన్నుకు చావండి అన్నట్టు రిజర్వేషన్లు ఆ దుస్థితికి నెట్టబడ్డాయన్నారు. ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు కల్పించకుండా సామాజిక న్యాయం సాధ్యం కాదన్నారు అట్టడుగు వర్గాలకు బడ్జెట్ కేటాయింపులు జనాభా దామాషా ప్రకారం కేటాయింపులు లేవని కేటాయించిన డబ్బులు ఖర్చు కావడం లేదన్నారు సామాజిక వివక్ష ఆర్థిక వివక్షతోపాటు ప్రభుత్వ వివక్ష కూడా కొనసాగుతుందన్నారు అన్ని రకాల వివక్షలను అంతమొందించడానికి సమాజంలో దోపిడిని ఎదిరించే శక్తులతో కలిసి సామాజిక న్యాయం కోసం ఉద్యమం చేపట్టాలన్నారు. మహిళల పట్ల చిన్నచూపు సమాజా అభ్యున్నతికి ప్రమాదకరమన్నారు. బీహార్ రాష్ట్రంలో మైనారిటీల ఓట్ల తొలగింపు పౌర ప్రజాస్వామ్యాన్ని ఖూనీచేస్తుందన్నారు ఇటీవల దేశవ్యాప్తంగా నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా జరిగిన సార్వత్రిక సమ్మె కార్మిక ప్రజా ఐక్యతను చాటిందన్నారు వర్ణాశ్రమ ధర్మాలను అంగీకరించేవారు కుల వివక్షను సామాజిక అణిచివేతను ప్రశ్నించలేరని అన్నారు ఇటీవల ఆర్ఎస్ఎస్ జాతీయ కార్యదర్శి దత్తాత్రేయ హొసబలే రాజ్యాంగంలో సోషలిజం సెక్యులరిజం పదాలను తొలగించాలని వ్యాఖ్యానించడం ఆర్ఎస్ఎస్ మూల సిద్ధాంతంలో అంతర్భాగంగానే చెప్పారు ఆరెస్సెస్ సిద్ధాంతంలో రాజ్యాంగ విరుద్ధంశాలు దాగి ఉన్నాయన్నారు సోషలిజం సెక్యులరిజం బూతు పదాలు కాదని అవి దేశ సమైక్యత సమగ్రతలకు సామాజిక న్యాయానికి సంపద పంపిణీకి దోహదం చేస్తాయని చెప్పారు రాష్ట్రంలో కెవిపిఎస్ నడిపిన సామాజిక ఉద్యమాల ఫలితంగా ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం ఎస్సీ ఎస్టీ కమిషన్ ఏర్పడిందన్నారు. రాబోయే రోజులలో దళితులకు రాజ్యాంగబద్ధ హక్కుల కోసం సామాజిక న్యాయం కోసం భూమి, ప్రైవేటు రంగంలో రిజర్వేషన్ల సాధన కోసం ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు అనంతరం ఆయన కులం వర్గం అనే అంశంపై క్లాస్ బోధించారు శిక్షణా తరగతులలో ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.డి అబ్బాస్ రాజకీయ అర్థశాస్త్రం అనే పాఠ్యాంశాన్ని బోధించారు ఈ తరగతులలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లు నాగార్జున రెడ్డి, సిఐటియు జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, ప్రజా సంఘాల పోరాట వేదిక జిల్లా నాయకులు కొలిశెట్టి యాదగిరిరావు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ములకలపల్లి రాములు మట్టిపల్లి సైదులు, శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ చెరుకు ఏకలక్ష్మి సిఐటియు జిల్లా అధ్యక్షులు రాంబాబు రైతు సంఘం జిల్లా కార్యదర్శి దండా వెంకటరెడ్డి కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున నందిపాటి మనోహర్ ఎం ప్రకాష్ కరత్ రాష్ట్ర సహాయ కార్యదర్శులు మంద సంపత్ దుర్గం దినకర్ బోట్ల శేఖర్ కెవిపిఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు మద్రి నాగేశ్వరరావు జిల్లా సహాయ కార్యదర్శి పిండిగ నాగమణి వివిధ ప్రజా సంఘాల నాయకులు వేల్పుల వెంకన్న జ్యోతి గోవింద్,నర్సింగరావు, వల్లపు దాస్ సాయికుమార్, జంపాల స్వరాజ్యం, శ్రీకాంత్, జహంగీర్, శంకర్ రెడ్డి, బుర్ర శ్రీనివాస్, చిన్నపంగు నరసయ్య, కృష్ణారెడ్డి, టేకుల సుధాకర్, దుర్గారావు, నందిగామ సైదులు, యాదగిరి, రమణ, అర్జున్, ఏసు, వెంకటేశ్వర్లు, మనోజ్, శ్రీకాంత్, ముత్యాలు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు






## టిబిఎన్ఆర్ కేస్ భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం వాల్పోస్టర్ ఆవిష్కరణ



**రఘునాథపల్లి /అక్షర రేఖ) జులై :22** రఘునాథపల్లి మండల కేంద్రంలో తెలంగాణ భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం వాల్ పోస్టర్ను ఆవిష్కరించిన రాష్ట్ర కార్యదర్శి రాస మల్ల కొమురయ్య ఈనెల 28 తారీకు నాడు సిద్ధిపేట జిల్లాలో జరిగేభారీ బహిరంగ సభను విజయవంతం చేయండి 14 రంగాల కార్మికులు ఈ యొక్క సభను విజయవంతం చేయాలీ ఈ సభకు ముఖ్య అతిథులు తెలంగాణ కార్మిక శాఖ మంత్రివర్యులు విచ్చేయుచున్నారు 33 జిల్లాల కార్మికులు పెద్ద సంఖ్యలో విన్నవించుకోవడానికి రాష్ట్ర నలుమూలల నుండి కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాల వలసిందిగా కార్మికులను కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కడారి శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు మడి అధ్యక్షులు ఎడ్ల యాకస్వామి, మండల ప్రధాన కార్యదర్శి కొయ్యడ యాదగిరి, మాజీ మండల అధ్యక్షులు కందుల గణేష్,మండల ప్రచార కార్యదర్శి సింగపురం బిక్షపత, మండల ప్రచార కార్యదర్శ దామెర అబ్బయ్య,మండల కార్యదర్శి మేకల యాదగిరి, మేకల గట్టు గ్రామ అధ్యక్షులు మన్యం చంద్రయ్య, తూడి రామచందర్,కార్పెంటర్ అసోసియేషన్ మండల కార్యదర్శి బతోజ్ నరసింహ చారి,గుడిపాటి ఐలయ్య, తదిత కార్మికులు పాల్గొన్నారు

# మున్సిపాలిటీ నందు మెప్మా ద్వారా స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్ అండ్ ఎస్ ఎస్ జి ప్రొడక్ట్స్ మేళా ఘనంగ





**మున్సిపల్ కమిషనర్ సిహెచ్ హన్మంతరెడ్డి**

**అక్షర రేఖ సూర్యాపేట ప్రతినిధి** సూర్యాపేటజి మేళా ఘనంగా నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో స్ట్రీట్ ఫుడ్ కు సంబంధించిన వారు 17 మంది మరియు ఎస్ ఎస్ జి ప్రోడక్ట్ మేళా సంబంధించిన వారు 31 మంది మొత్తం 48 మంది వివిధ రకాలైనటువంటి వస్తువుల తయారీ మరియు ఆహార పదార్థాల తయారు చేసేటటువంటి మహిళలు పాల్గొనడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ కమిషనర్ హన్మంతరెడ్డి హాజరు అయ్యి మాట్లాడుతూ గోల్డెన్ లేడీ పేరుతో తయారు చేసినటువంటి ప్రకృతి సిద్ధమైనటువంటి వివిధ రకాల కారంపొడి, పసుపు, మసాలా, గానుగ,నూనెలు పచ్చళ్ళుమరియు వివిధ రకాల గ్రామీణ ప్రొడక్ట్స్ మరియు పర్యావరణాన్ని కాపాడేందుకుగాను జూట్ బ్యాగుల తయారీ యూనిట్ మరియు మగ్గం ఎంబ్రాయిడరీ కంప్యూటర్ వర్క్ సంబంధించినటువంటి బోటిక్స్ ఎంతగానో ఆకర్షించాయని వివిధ రకాలైనటువంటి స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్ లో భాగంగా తెలంగాణ వంటకాలైనటువంటి వివిధ రకాల స్నాక్స్ సర్వపిండి లడ్డూలు, అరిసెలు గారెలు ముఖ్యంగా జొన్న పిండితో చేసిన గారెలు ఎంతో రుచికరమైనటువంటి ఆహార పదార్థాలు తయారు చేసిన వారిని అభినందించారు ఇట్టి కార్యక్రమంలో డీ ఈ సత్యారావు, ఆర్వో కళ్యాణి,టీఎంసీ శ్వేత, ఆర్ ఐ అబ్దుల్ కదిర్, ఎస్ఎస్ఆర్ ప్రసాద్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శివప్రసాద్, సీఈవోలు, రోజా సువర్ణ, ఉమా రాణి ,పాపమ్మ, వకుళ మరియు ఆర్పీలు అన్నపర్తి రాణి కోలా మంగ సంఘ సభ్యులు మరియు పట్టణ ప్రజలు పాల్గొని ఎస్ ఎస్ జి మహిళలు తయారు చేసినటువంటి వస్తువులను అధిక సంఖ్యలో ప్రజలు కొనుగోలు చేయడం జరిగింది కొనుగోలుమీద మొత్తం 27325 రూపాయల అమ్మకాలు చేయడం జరిగింది.



## జనగామ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జనగామ జిల్లా ఆస్పత్రిలో రక్తదానం

**స్నేహితుని పుట్టినరోజు సందర్భంగా రక్తదానం చేసిన సేవాలాల్ సేన జనగామ జిల్లా యువజన అధ్యక్షులు తేజావత్ మోహన్ నాయక్ గణేష్ నాయక్**



**జనగామ జిల్లా /అక్షర రేఖ ) జూలై :22** అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ముఖ్య సలహాదారుడు వంగ భీమ్ రాజ్,మాట్లాడుతూ ఈ రోజు గుగులోతు కిరణ్ పుట్టినరోజు సందర్భంగా జనగామ జిల్లా ఆసుపత్రిలో రక్త నిధి ఏర్పాటు లక్ష్యంగా జనగామ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తేజావత్ మోహన్ నాయక్, గణేష్ నాయక్, స్నేహితుని పుట్టినరోజు సందర్భంగా రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు ఇప్పుడున్న యువత ఈ విధంగా ఆలోచించడం చాలా శుభదాయకం వీరిని ఆదర్శంగా తీసుకోవాలని ప్రతి ఒక్కరు స్నేహితులు పుట్టినరోజు సందర్భంగా కేకులు కాకుండా సమాజానికి ఉపయోగపడే రక్తదానం కానీ సామాజిక సేవా కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ప్రజలకు యువతకు పిలుపునిచ్చారు ఈ సేవా కార్యక్రమంలో సుమన్ నాయక్, శ్రీకాంత్ ,అమ్మ ఫౌండేషన్ ప్రతినిధి పండుగ నరేష్, బోట్ల సాయి, బింగి నరసింహులు తదితరులు పాల్గొన్నారు

## దివ్యాంగులను ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత!!

**6వేల రూపాయలకు పెన్షన్లు పెంచుతూ జీవో రిలీజ్ చేయాలి**
**దివ్యాంగుల సమస్యలను విస్మరించడం సిగ్గుచేటు**
**బిజెపి రామగుండం అసెంబ్లీ కోఆర్డినేటర్ కొండపర్తి సంజీవ్**



**పెద్దపల్లి/ గోదావరిఖని: జూలై 22 (అక్షర రేఖ ప్రతినిధి)** దివ్యాంగులను ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత అని బిజెపి రామగుండం అసెంబ్లీ కోఆర్డినేటర్ కొండపర్తి సంజీవ్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం జిల్లా దివ్యాంగుల సంక్షేమ అధికారికి దివ్యాంగుల సమస్యలను విన్నవిస్తూ విజ్ఞప్తిపత్రం అందజేశామని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేర కాంగ్రెస్ ప్రభుత్వం దివ్యాంగులందరికీ 6వేల రూపాయలకు పెన్షన్లు పెంచుతూ జీవో రిలీజ్ చేయాలి అని విజ్ఞప్తి పత్రంలో డిమాండ్ చేసినట్లు పేర్కొన్నారు. దివ్యాంగుల సమస్యలను ప్రభుత్వం విస్మరించడం సిగ్గుచేటు అని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో ఎన్నో ఒడిదుడుకులకు గురి అవుతున్న దివ్యాంగుల పట్ల పూర్తి బాధ్యత చూపిస్తూ వీలైనంత త్వరగా వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. విజ్ఞప్తి పత్రం ఇచ్చిన వారిలో రాజం మహంత కృష్ణ, గుడ్ల సతీష్ ఉన్నారు.

## రాజీవ్ గృహకల్పలో డ్రైనేజీ నాలా ఆక్రమించి ఇళ్ల నిర్మాణాలు



**- నాలా ఆక్రమణతో ఇళ్లలోకి, రోడ్లపైకి భారీగా వచ్చి చేరుతున్న వర్షపు నీరు**
**- ఎన్ని ఫిర్యాదులు చేసినా పట్టించుకోని ఎన్ఎంసీ కమిషనర్**
**-బీజేపీ ఎస్సీ మోర్చా ఎన్ఎంసీ అధ్యక్షులు కొంకి రాము**

**కుత్బుల్లాపూర్, అక్షరరేఖ, జూలై 22:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీలో కొందరు స్థానిక నాయకులు నాలాను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టడంతో వర్షాకాలంలో రోడ్లపై వర్షపు నీరు నిలువడమే కాకుండా ఇళ్లలోకి వర్షపు నీరు వచ్చి చేరుతుందని, దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీజేపీ ఎస్సీ మోర్చ ఎన్ఎంసీ అధ్యక్షులు కొంకి రాము మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ వర్షాకాలం వచ్చిందంటే రోడ్లన్నీ పూర్తిగా జలమయం అవుతున్నాయని, రోడ్లు మునిగి ఇళ్లల్లోకి వర్షపు నీరు ప్రవహిస్తున్నాయని, ఈ విషయాన్ని ఎన్ఎంసీ అధికారుల దృష్టికి, కమిషనర్ దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లినా సమస్యను పట్టించుకోవడం లేదని అన్నారు. అధికారులు పట్టించుకోకపోవడం వల్లనే ఈ పరిస్థితి ఏర్పడిందని, నాలా ఆక్రమణ వల్ల తెలంగాణ తల్లి విగ్రహం దగ్గర నీరు నిలిచిపోవడం జరుగుతుందని, అదేవిధంగా బ్లాక్ నెంబర్ 73, 75 లోని ఇళ్లల్లోకి వర్షపు నీరు వచ్చి చేరుతుందని ఆయన తెలిపారు. రోడ్లన్నీ పూర్తిగా జలమయం కావడంతో ప్రజలు, వాహనదారుల రాకపోకులకు తీవ్ర ఇబ్బందిగా మారిందని, ఇప్పటికైనా నిజాంపేట్ మున్సిపల్ కమిషనర్, అధికారులు స్పందించి రాజీవ్ గృహకల్పలో ఇళ్లలోకి నీరు రాకుండా, రోడ్లపై నీరు నిల్వకుండా డ్రైనేజీ పైప్ లైన్ మరమ్మతులు చేయాలని కొంకి రాము కోరుతున్నారు.

## 29న నాగ పంచమి బ్రహ్మోత్సవాలు

**పెద్దపల్లి/మంథని: జూలై 22 (అక్షర రేఖ జిల్లా ప్రతినిధి)** మంథని మండలంలోని గాజులపల్లి శ్రీ సంతాన నాగేంద్ర స్వామి ఆలయంలో ఈనెల 29న నాగ పంచమి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించినట్లు నిర్వాహకులు గౌతం శశికళ-సత్యనారాయణలు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆలయంలోని స్వామి వారికి పుట్టలో పాలు పోయడం, నాగ ప్రతిమలు పుట్టలో జారవిడవడం, ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు, చలిమిడి, పండ్లు, వడపప్పు సమర్పణ రాహు, కేతు, కుజ దోషాలకు శాంతి పూజ, ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులకు అన్నప్రసాదాల వితరణ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఇతర వివరాల కోసం సెల్ నెం. లను సంప్రదించాలని కోరారు.



# పాడి పంటలను ప్రోత్సహించేందుకు పటిష్ట చర్యలు

.రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు

విజయ డైరీకునీటిసరఫరాకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

విజయ డైరీ ఆధునీకరణ ప్రణాళికలు రూపొందించాలి

ఖమ్మం విజయ డైయిరీ యూనిట్ తనిఖీ చేసి, 15వ డివిజన్ లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి తుమ్మల

**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ జులై 22** పాడి పంటలను ప్రోత్సహించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ ఎండి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి మంగళవారం ఖమ్మం విజయ డైయిరీ యూనిట్ తనిఖీ చేసి,15వ డివిజన్ లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ 50 సంవత్సరాల క్రితం 1975 లో విజయ డైయిరీ యూనిట్ ప్రారంభమైందని, ప్రస్తుతం ఆ భవనం వెంటనే రెనోవేషన్ చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. విజయ డైరీ యూనిట్ నందు సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు ద్వారా బయట నుంచి విద్యుత్ కొనుగోలు చేయాల్సిన అవసరం లేదని, మంచి నీరు కూడా మున్సిపాల్టీ నుంచి సరఫరా చేసేందుకు ప్రతిపాదనలు రూపొందించాలని మంత్రి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. విజయ డైరీ చుట్టుపక్కల కాలనీలోని డ్రైన్లు సంస్థలోకి వస్తున్నాయని, దీని కోసం డ్రైన్ డైవర్షన్, కాంపౌండ్ వాల్ నిర్మాణంపై కార్యాచరణ చేయాలని మంత్రి తెలిపారు. ఖమ్మం జిల్లాలో విజయ డైరీ చిల్లింగ్ యూనిట్ల ఆధునీకరణ కోసం కూడా చర్యలు తీసుకోవాలని అన్నారు. మన రాష్ట్రంలో పాడి ఉత్పత్తులు తగ్గి పోవడం వల్ల ఇతర రాష్ట్రాల నుంచి పాలు తెచ్చుకోవాల్సిన అవసరం ఏర్పడిందని, యూరియాతో తయారు చేసే కల్తీ పాలు ఎక్కువ అవుతున్నాయని అన్నారు. జిల్లాలో పాడి పరిశ్రమ పెరగాలని మంత్రి తెలిపారు. విజయ డైరీ ఆధునీకరణ, ఖర్చు తగ్గించి ఆదాయం పెంచుకునే మార్గాలను అన్వేషించాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, విజయా డెయిరీ సమస్యలపై అధికారులతో సమీక్ష చేస్తామన్నారు. నీటి సరఫరా, సానిటేషన్ పై చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. భవనం పాతది కావున, ప్రత్యామ్నాయంగా ఎక్కడికైనా షిఫ్ట్ చేయొచ్చా చూస్తామన్నారు. టైం బాండ్ కార్యాచరణ ప్రణాళిక చేసి విజయా డెయిరీ కి పూర్వ వైభవం తెస్తామన్నారు. తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ ఎండి చంద్ర శేఖర్ రెడ్డి మాట్లాడుతూ పాడి, పంట ఉన్న గ్రామాలు సస్యశ్యామలంగా ఉంటాయని అన్నారు. పంటతో పాటు పాడి ఉంటేనే మనం గ్రామాలు కళకళలాడుతున్నాయని, ప్రైవేట్ అమూల్, హెరిటేజ్ కంటే మెరుగైన ధరలను విజయ డైరీ ద్వారా పాడి రైతులకు అందిస్తున్నామని, ప్రతి రోజూ 5 లక్షల లీటర్ల పాల సేకరణ చేస్తున్నామని అన్నారు. 10 ఎస్.ఎన్.ఎఫ్ వస్తే 85 రూపాయలు దేశంలో అధిక రేటు అందిస్తున్నామని అన్నారు. ప్రతి రోజూ 50 వేల లీటర్ల పాలు సంక్షేమ శాఖ ద్వారా



తల్లులకు, 50 వేల లీటర్ల పాలు పిల్లలకు అందిస్తున్నామని అన్నారు. 20 వేల లీటర్ల పాలు ప్రాసెస్ చేసుకునేలా నూతన ప్లాంట్ ఏర్పాటుకు సహకరించాలని కోరారు. పాత ప్లాంట్ కు నీటి సరఫరా చేయగలిగితే మెరుగ్గా పని చేస్తామని అన్నారు. అనంతరం మంత్రివర్యులు కొత్తగూడెం ఎస్సీ కాలనీ నందు 75 లక్షల రూపాయలతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్లు, డ్రైన్ల నిర్మాణ పనులకు, ఖమ్మం నగరం 15వ డివిజన్ లోనీ కొత్తగూడెం వెటర్నరీ హాస్పిటల్ రోడ్డు నందు 25 లక్షలతో నిర్మించనున్న సీసీ డ్రైన్ల నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. లబ్ధిదారులకు క్రొత్త రేషన్ కార్డుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కార్పొరేటర్లు, ఖమ్మం ఆర్డిఓ నర్సింహరావు, విజయా డెయిరీ డిడి రవికుమార్, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## మొక్కలు నాటుదాం...

పర్యావరణ రక్షిద్దాం..

ఎంఈఓ విజయ్ కుమార్.



**పెద్దపల్లి/కమాన్ పూర్: జూలై 22 (అక్షర రేఖ ప్రతినిధి)** మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించామని కమాన్ పూర్ విద్యాధికారి ఇల్లందుల విజయ్ కుమార్ అన్నారు. మంగళవారం కమాన్పూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో డెల్టా క్యాబ్స్ సి ఈ ఓ సంతోష్ గుప్తా ఆదేశాల మేరకు దీపం గ్లోబల్ ఫౌండర్ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో వివిధ రకాల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ నేడు అడవులు అంతరించిపోతున్నాయని అలాగే గ్రామాల్లో చెట్లు లేక కాలుష్యం పెరిగిపోతుందని అన్నారు. అలాగే అడవుల్లో పండ్లు ఫలాలు లేక గ్రామాల్లోకి కోతుల బెడద తీవ్రమైందని అన్నారు. ప్రతి ఒక్కరు తమ వంతుగా మొక్కలు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గసిగంటి రమేష్, రాజేశ్వరరావు, రేణుక, రజిత కుమారి, తదితరులు పాల్గొన్నారు.

## పల్లెప్రజల రవాణా కోసం కాంగ్రెస్ ప్రభుత్వం బీటీ రోడ్లు సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతుంది ఎమ్మెల్యే జారె



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ జులై 22** అశ్వారావుపేట నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా అడుగులు వేసే గౌరవ శాసనసభ్యులు జారె ఆదినారాయణ ఈరోజు దమ్మపేట మండలంలో రూ. 8.42 కోట్ల విలువైన బీటీ రోడ్ల అభివృద్ధి ప్రారంభోత్సవ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు గిరిజన గ్రామాల మధ్య కనెక్టివిటీ మెరుగుపరిచే ఈ రోడ్లు ప్రజల రాకపోకలకు చాలా ఉపయోగకరంగా మారనున్నాయి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సౌకర్యం కోసం వారి అవసరాలను తీర్చడానికి మా ప్రభుత్వం ప్రాధాన్యతను ఇస్తూ నియోజకవర్గంలో బీటీ రోడ్లు సీసీ రోడ్ల నిర్మాణం వేగంగా చేపట్టి పల్లె ప్రజలకు ప్రయాణాలను మెరుగు పరుస్తుందన్నారు అంతేకాకుండా వ్యవసాయ రహదారుల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోని నియోజకవర్గ వ్యాప్తంగా రైతులకు ఉపయోగపడే విధంగా గ్రావెల్ రోడ్లును అభివృద్ధి చేస్తున్నట్టు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో భగవాన్ రెడ్డి ఎంపీడీవో రవీంద్రరెడ్డి ఎంపీఓ రామారావు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ కృష్ణ సాగర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## లింగనవాయి గ్రామంలో సిసి రోడ్లు వేయాలి

సిపిఎం మండల కార్యదర్శి ఈదన్న



**అలంపూర్, జూలై 22(అక్షర రేఖ) :** జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ మండల పరిధిలోని లింగనవాయి గ్రామంలో అంతర్గత సిసి రోడ్లు వేయాలని సిపిఎం మండల కార్యదర్శి జికె ఈదన్న ప్రభుత్వాన్ని కోరారు. వర్షాలు కురవడంతో గ్రామంలోని అంతర్గత రోడ్లు జలమయంగా మారాయని తెలుపుతూ గ్రామస్తులతో కలిసి మంగళవారం నిరసన తెలిపారు.రోడ్లు బురద మయంగా మారి చెరువులను తలపిస్తున్నాయని స్థానిక స్కూల్ విద్యార్థులు ప్రజలతో కలిసి బురద నీటిలో నిలబడి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఈదన్న మాట్లాడుతూ గ్రామంలోని కోట్ల వీధి నుండి ప్రభుత్వ పాఠశాలకు వెళ్లే దారిలో అంతర్గత రోడ్లు చెరువులను తలపిస్తున్నాయని అన్నారు. దీంతో స్కూలుకు వెళ్లే విద్యార్థులు బురద నీటిలో పడి గాయాల గురవుతున్నారని అన్నారు. రోడ్లు సరిగా లేకపోవడంతో పాఠశాలకు వెళ్లేందుకు విద్యార్థులు నిరాకరిస్తున్నారని తెలిపారు. గ్రామంలోని ప్రధాన రహదారి గుంతల మయంగా మారిందని, న్యూ ప్లాట్స్ లోని కాలనీలు రోడ్లు లేక స్థానిక ప్రజలు అనేక అవస్థలకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మండలంలో పేరుకే పెద్ద గ్రామమైన సమస్యలకు మాత్రం కేంద్ర బిందువుగా మారిందని వాపోయారు. వర్షపు నీరు ఇండ్ల ముందు నిలవడంతో దోమలకు నిలయంగా మారడంతో ప్రజలు రోగాల పాడిన పడుతున్నారని తెలిపారు. ప్రజలు ఆసుపత్రులకు క్యూ కడుతూ వేలాది రూపాయలను ఆరోగ్య సమస్యల కోసం ఖర్చు చేస్తున్నారని అన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వ పెద్దలు, స్థానిక అధికారులు అనేక సంవత్సరాలుగా పట్టించుకోవడం లేదన్నారు. లింగనవాయి గ్రామం సమస్యలకు కేంద్రంగా ఉందన్నారు. గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని అధికారులు నాయకులు ఇప్పటికైనా స్పందించి అంతర్గత సీసీ రోడ్లను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

# వార్డులో సమస్యల పరిష్కారాలే మా లక్ష్యం





కమిషనర్ హన్మంతరెడ్డి

**అక్షర రేఖ సూర్యాపేట ప్రతినిధి** 43వ వార్డులో 100 రోజుల ప్రణాళికపై సమావేశం 100 రోజుల పట్టణ ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం 43వ వార్డులో నిర్వహించిన సమావేశంలో మున్సిపల్ కమిషనర్ సి.హెచ్.హన్మంతరెడ్డి మాట్లాడుతూ, ప్రతి వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటికి పరిష్కారాలే ప్రజల భాగస్వామ్యం కీలకమని పేర్కొంటూ, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, డ్రైనేజీ సమస్యలు, రోడ్ల మరమ్మతులు వంటి అంశాలపై అధికారులను దృష్టిసారించాలని సూచించారు. ప్రజలు ఇచ్చే సూచనలతో మున్సిపాలిటీ అభివృద్ధి మార్గంలో ముందుకు సాగుతుందని అన్నారు.ఈ సమావేశంలో వార్డు వాసులు, మున్సిపల్ అధికారులు, కార్మికులు, వాలంటీర్లు పాల్గొన్నారు. ప్రజల సమస్యలపై ఆచరణాత్మకంగా స్పందించాలని కమిషనర్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి.ఇ సత్యరావు, సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్లశ్రీనివాస్, ఏ.ఇ. తిరుమలయ్య, యండి.గౌసుద్దీన్, అజీముద్దీన్ ,ఇండ్ల మనోజ్ ,టీఎంసీ శ్వేత,ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ శివ ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు

## నూతన జాతీయ తెగులు నిఘా వ్యవస్థ ( ఎన్ పీఎస్ ఎస్)తో రైతులు పురుగుమందుల రిటైలర్లపై ఆధారపడటాన్ని తగ్గిస్తారా.

**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ జులై 22** వ్యవసాయ ఉత్పాదకత పెంచడంలో, తెలంగాణలో తెగుళ్ల నిర్ధారణ ఎలా ఉండబోతోంది? లి రైతులకు అవగాహన కల్పించేందుకు, వివరాలు తెలుగు లో తెచ్చేందుకు చేపడుతున్న ప్రణాళికలు ఏంటి? లి లోక్ సభలో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి ఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన జాతీయ తెగులు నిఘా వ్యవస్థ ( ఎన్ పీఎస్ ఎస్) ద్వారా రైతులు పురుగుమందుల రిటైలర్లపై ఆధారపడటాన్ని తగ్గిస్తారా..? అని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి మంగళవారం లోక్ సభలో ప్రశ్నించారు. వ్యవసాయ ఉత్పాదకత పెంచడంలో, తెలంగాణలో తెగుళ్ల నిర్ధారణ ఎలా ఉండబోతోంది అని, తెలంగాణలోని రైతులకు అవగాహన అవగాహన కల్పించేందుకు, వివరాలను స్థానిక భాషల్లో తెచ్చేందుకు చేపడుతున్న ప్రణాళికలు ఏంటి అని లిఖితపూర్వకంగా కోరారు. దీనికి కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖల సహాయ మంత్రి రామ్ నాథ్ ఠాకూర్ సమాధానం ఇచ్చారు. లి దేశవ్యాప్తంగా 2024 ఆగస్టు 15న జాతీయ తెగులు నిఘా వ్యవస్థ ( ఎన్ పీఎస్ఎస్) ప్రారంభమైంది. ఈ వ్యవస్థ తెగుళ్ల గుర్తింపు కోసం కృత్రిమ మేధస్సు, యంత్ర అభ్యాసం ( ఏఐఎంఎల్) వంటి తాజా డిజిటల్ సాంకేతిక పరిజ్ఞానాలను ఉపయోగిస్తుంది. తెలంగాణతో సహా అన్ని రాష్ట్రాలలోని రైతులకు 65 పంటలలో తెగుళ్ల నివారణ సలహాలను అందిస్తుంది. మొబైల్ యాప్, వెబ్ పోర్టల్ కూడా ఉన్నాయి. ఇప్పటికే..పత్తి, వరి, మొక్కజొన్న, మిరప, గోధుమ, సోయాబీన్, చెరకు, కంది, అరటి, దానిమ్మ, టమోటా, వంకాయ, మామిడి వంటి 31 ప్రధాన పంటలకు తెగులు నిర్వహణ సలహాలు జారీ చేయబడుతున్నాయి. రైతుల ప్రయోజనం కోసం ఇంగ్లీష్, హిందీ, మరాఠీ, పంజాబీ



మరియు ఒడియా అనే ఐదు భాషలలో 10,713 తెగులు నిర్వహణ సలహాలు జారీ చేయబడ్డాయి. లి కేంద్ర సమీకృత తెగులు నిర్వహణ కేంద్రాలు (సీపీఎంసీ), కృషి విజ్ఞాన కేంద్రాలు (కేవీకే), రాష్ట్ర వ్యవసాయ విభాగాల ద్వారా రైతులు, రాష్ట్ర వ్యవసాయ శాఖ అధికారులు తెగులు గుర్తింపు, పురుగుమందుల వాడకం, అవగాహన కల్పించడానికి వివిధ శిక్షణా కార్యక్రమాలు మరియు వర్క్‌షాప్‌లను నిర్వహిస్తుంది.లి ఇంకా, సెంట్రల్ ఇంటిగ్రేటెడ్ పెస్ట్ మేనేజ్‌మెంట్ సెంటర్ (సీఐపీఎంసీ) తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో 32 శిక్షణా కార్యక్రమాలను నిర్వహించింది. తెలుగులో బుక్‌లెట్‌ను రైతులకు పంపిణీ చేశారు. "రైతు నేస్తం" పేరిట కాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ నిర్వహించింది, 1,034 రైతు వేదికల్లో ఎన్ పీ ఎస్ఎస్ శిక్షణ కార్యక్రమాలు ఇప్పటివరకు జరిగాయి.


## చదువు ఒక్కటే జీవితాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్తుంది

-ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంకరి కుమార్



**పెద్దపల్లి/మంథని, జూలై 22 : (అక్షర రేఖ జిల్లా ప్రతినిధి)** చదువు ఒక్కటే జీవితాన్ని ఉన్నత స్థాయికి తీసుకు వెళుతుందని, ఏకాగ్రతతో చదువుకుంటే అనుకున్నది సాధించవచ్చు అని మంథని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంకరి కుమార్ పేర్కొన్నారు. మంగళవారం మంథని ప్రెస్ క్లబ్ లో ఐఐఐటి లో ప్రవేశం పొందిన గంధం చైత్రను ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.... జీవితంలో చదువు ద్వారా అనుకున్నది సాధించవచ్చని, చదువు ఒక్కటే ఉన్నత స్థాయిలో నిలబెడుతుందని వారు తెలిపారు. నేటి రోజుల్లో అనేక మాధ్యమాల ద్వారా విద్య అందించబడుతుందని, యువత కష్టపడి చదువుకొని జీవితంలో అత్యున్నత స్థాయికి ఎదగాలని వారు తెలిపారు. మారుమూల ప్రాంతమైన మంథని నుండి గంధం చైత్ర ఐఐఐటిలో ప్రవేశం సాధించడం గర్వకారణంగా ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పోతరాజు సమ్మయ్య, కోశాధికారి తగరం రాజు, సహాయ కార్యదర్శి గంధం ఆంజనేయులు, సీనియర్ పాత్రికేయులు కొమురోజు మారుతి, కొమురోజు చంద్రమోహన్, ఆర్ల బాపు, లక్కాకుల నాగరాజు, బాసాని సాగర్, గంధం ఆంజనేయులు తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## వెల్దిమాజీ సర్పంచ్ కొయ్యడ మల్లేష్ కు ముచర్ల సత్తన్న పురస్కారం అందజేసిన హర్యాన గవర్నర్ బండారు దత్తాత్రేయ, మంత్రి సీతక్క



**రఘునాథపల్లి: అక్షర రేఖ )జులై :22** హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో సోమవారం రాత్రి హర్యాన గవర్నర్ బండారు దత్తాత్రేయ మరియు తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్కల చేతుల మీదుగా ముచ్చర్ల సత్తన్న అవార్డును రఘునాథపల్లి మండలం వెల్ది గ్రామ తాజా మాజీ సర్పంచ్ కొయ్యడ మల్లేష్ కి అందించారు. ముచర్ల సత్తన్న పంచాయతీ పాట ఆవిష్కరణతోపాటు రాష్ట్రంలో 6గ్రామాల పంచాయతీ సర్పంచ్ లకు పురస్కరాలు అందించారు. రానున్న పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఆర్థికంగా నష్టపోకుండా.. నిస్వార్థంగా పోటీ చేసి గెలవాలని వక్తలు తెలిపారు. ఈసందర్భంగా కొయ్యడ మల్లేష్ మాట్లాడుతూ స్వచ్ఛందంగా ఊరికి ప్రజా సేవ చేయడానికి సహకరించిన గ్రామస్తులకు, యువకులకు, అలాగే 5సంవత్సరాలు సర్పంచ్ గా తన బాధ్యతలు విజయవంతంగా పూర్తి కావడానికి సహకరించిన జిల్లా, మండల అధికారులకు, ప్రజాప్రతినిధులకు, పాత్రికేయులకు తన సేవలను గుర్తించి మాజీ మంత్రి ముచ్చర్ల సత్తన్న పురస్కారం అందించిన పృధ్వి రాజ్ లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నిబద్ధతతో, ఎలాంటి స్వార్థం లేకుండా ప్రజాసేవ లక్ష్యంగా తనదైన శైలిలో సామాజిక సేవ చేసినందుకు గ్రామ పేరును రాష్ట్ర స్థాయికి తీసుకు వెళ్లిన కొయ్యడ మల్లేష్ ని గ్రామస్థులు పెద్ద ఎత్తున అభినందనలు తెలిపారు.

## నేడు జనగామ ఆర్టీసీ బస్ స్టేషన్ లో సంబురాలు

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ జిల్లా/ అక్షర రేఖ) జులై :22** మహాలక్ష్మి పథకంలో భాగంగా జిల్లా కి సంబందించి...ఇప్పటి వరకు ఆర్టీసీ లో 2.26 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మంగళవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ ప్రయాణం వలన.. 108.97 కోట్ల ఆదాయం ఆర్టీసీ కి సమాకూరిందని...ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 2023 డిసెంబర్ 9వ తేదీ నుండి విజయవంతంగా అమలవుతోందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని... బుధవారం సంబరాలు, ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్తెలిపారు.

# పేదల పెన్నిధి సీఎం సహాయ నిది



**అక్షర రేఖ న్యూస్ జూలై 23 ఆత్మకూర్** మండల కేంద్రంలోని ఎం పీ డీ ఓ కార్యాలయ ఆవరణంలో మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు మండల పట్టణ కాంగ్రెస్ నాయకులు నల్గొండ శ్రీనివాసులు రాయచూరు పరమేష్ సీనియర్ నాయకులు రహమతుల్లా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బాధితులకు 26 ముఖ్యమంత్రి సహాయనివి చెక్కులను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన అనతి కాలంలో పేదవారికి అండగా ఉంటూ అత్యధికంగా సీఎం సహాయ నిది చెక్కులు మంజూరు చేయడం ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని అన్నారు ఈ కార్యక్రమంలో చిన్న నరసింహ కురువ విష్ణు గౌడ్, మైపాల్ రెడ్డి దామోదర్ చాంద్ పాషా విష్ణు తదితరులు ఉన్నారు.

# సిద్దిపేటలో కొత్త రేషన్ కార్డుల ప్రొసీడింగ్

పాల్గొన్న మంత్రి వివేక్, ఎమ్మెల్యే హరీశ్ రావు.

**అక్షర రేఖ న్యూస్, జూలై 22, సిద్దిపేట ప్రతినిధి.** మంగళవారం కలెక్టరేట్ లో సిద్దిపేట శాసనసభ నియోజకవర్గ పరిధిలోని సిద్దిపేట అర్బన్ మండలం మరియు గజ్వేల్ శాసనసభ నియోజకవర్గ పరిధిలోని కొండపాక మండలానికి చెందిన లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డు మంజూరు ప్రొసీడింగ్ లను సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావుతో కలిసి రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, శిక్షణ మరియు గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె హైమావతి, ఎంఎల్సి యాదవ రెడ్డి, దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, జిల్లా అదనపు కలెక్టర్లు గరీమ అగ్రవాల్, అబ్దుల్ హామీద్, జిల్లా పౌరసరఫరాల అధికారి తనూజ, సిద్దిపేట అర్బన్, కొండపాక తాసిల్దారులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి కామెంట్లు.... రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షల నూతన రేషన్ కార్డులను అందించాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం కాకుండా ప్రభుత్వానికి సంబంధించిన అన్ని రకాల పథకాలను పొందేందుకు అర్హత పొందుతారు. ప్రభుత్వ హామీ మేరకు రేషన్ కార్డు ఉన్నవారికి ఉచితంగా సన్న బియ్యం పంపిణీ జరుగుతుంది. ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుందని ఎవరు ఊహించలేదు ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న కానీ పేద ప్రజల కడుపు నింపేందుకు ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేపట్టింది. 9 వేల కోట్ల రూపాయలను సన్నబియ్యం పంపిణికి రాష్ట్ర వ్యాప్తంగా ఖర్చు చేసింది. గతంలో దొడ్డు బియ్యం పంపిణీ






చేసినప్పుడు చాలామంది లబ్ధిదారులు వండుకొని తినకుండా అమ్మేవారు. కానీ ఇప్పుడు ప్రజలు ప్రభుత్వం సరఫరా చేసే సన్నబియ్యాన్ని సంతోషంగా తింటున్నారు. నాణ్యమైన సన్న బియ్యం సరఫరా అయ్యేలా జిల్లా కలెక్టర్ ప్రత్యేక పర్యవేక్షణ చేయాలి. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను ప్రజా పాలన ద్వారా నెరవేరుస్తున్నాము. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పంపిణీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిధిని 5 లక్షల నుంచి 10 లక్షల రూపాయల వరకు పెంపు, రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం పంపిణీ, రైతు భరోసా, సన్న రకం వడ్లకు 500 రూపాయల నాణ్యమైన విద్యను నిరుపేద విద్యార్థులకు అందించాలనే ఉద్దేశంతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ స్కూల్స్ నిర్మాణం చేపట్టాము. 1970 సంవత్సరాల్లో ఇందిరమ్మ బీద ప్రజలకు అసైన్ భూములను పంపిణీ చేసింది. ఇండ్లను నిర్మించి ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇచ్చాము. ప్రతి నియోజకవర్గంనకు 3500 ఇందిరమ్మ ఇండ్లను అందిస్తున్నాము. వాటిని మరింత పెంచడానికి ముఖ్యమంత్రిని కోరడం జరిగింది. లబ్ధిదారులు త్వరగా ఇండ్లు నిర్మించుకోవాలి. 400 నుండి 600 చదరపు అడుగుల్లో మాత్రమే నిర్మించుకుంటే ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుంది. ఇండ్లు కట్టుకోవడానికి ఆర్థికంగా ఇబ్బంది ఉన్న లబ్ధిదారులకు స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా ముందస్తు రుణాలను అందిస్తున్నాము. బేస్మెంట్ వరకు ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు లక్ష రూపాయలు అందించడం జరిగింది. సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు కామెంట్స్:-రేషన్ కార్డుల పంపిన నిరంతర ప్రక్రియ. ప్రజల అవుసరాలను బట్టి పంపిణి జరుగుతుంది. కొత్తగా కార్డులను పొందిన వారికీ ఈ నెల నుంచే సన్నబియ్యం పంపిణీ చేయాలి. రేషన్ కార్డుల ద్వారా పంపిణీ చేస్తున్న బియ్యంలో నూకలు ఎక్కువగా ఉండి అన్నం ముద్దగా అవుతుందని ఆరోపణలు వస్తున్నాయి. నాణ్యమైన బియ్యం సరఫరా చేసేలా ప్రభుత్వం పర్యవేక్షించాలి. జిల్లా అభివృద్ధికి మంత్రివర్యులు సహకరించాలి.

## రాజీవ్ గృహకల్పలో వైభవంగా బోనాల పండుగ

-అమ్మవారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు



**కుత్బుల్లాపూర్, అక్షరరేఖ, జూలై 22** నిజాంపేట కార్పొరేషన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప సముదాయంలో గల శ్రీ ఉమామహేశ్వరస్వామి దేవాలయం, నల్లపోచమ్మ ఆలయంలో ఆదివారం అమ్మవారి బోనాల జాతర అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ చైర్మన్ కొలను శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయన సూచనల మేరకు అధ్యక్షుడు పితాని శ్రీనివాసరావు నల్ల పోచమ్మ ఆలయాన్ని సుందరంగా అలంకరింపజేశారు. రాజీవ్ గృహకల్ప సముదాయంలోని మహిళలతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి మహిళలు బోనాలను తీసుకువచ్చి అమ్మవారికి సమర్పించారు. అలాగే అమ్మవారికి సాక సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. డప్పు చప్పుళ్ళ, పోతరాజుల నృత్యాలు, శివసత్తుల పూనకాలతో ఆలయ పరిసరాలు, భక్తులు ఆధ్యాత్మికతలో లీనమయ్యారు. సంప్రదాయ పద్ధతిలో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై చారిత్రక బోనాల వైభవాన్ని చాటారు. ఆలయ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కొలను శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్, బాచుపల్లి ఇన్స్పెక్టర్ సతీష్ తదితరులు అమ్మవారి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు పితాని శ్రీనివాసరావు అతిథులను శాలువాతో ఘనంగా సత్కరించారు. అంతకు ముందు ఆలయ పరిసర ప్రాంతంలోని ఖాళీ స్థలంలో కొంతమంది ఆకతాయిలు తిష్టవేసి మద్యం, ఇతర మాదకద్రవ్యాలను తీసుకుంటూ ఆ మార్గంలో వెళ్లేవారిని ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆలయ కమిటీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బాచుపల్లి ఇన్స్పెక్టర్ సతీష్ ఆలయ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఇక నుంచి ఈ ప్రాంతంలో పెట్రోలింగ్ మరింత పకడ్బందీగా నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని సీఐ హామీనిచ్చారు. అనుమానిత వ్యక్తులు ఎవరైనా సరే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. బహిరంగ ప్రాంతాల్లో మద్యం సేవించడం నిషిద్ధమని, అలాంటి వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

## శ్రీవాణి హై స్కూల్ కు యోగ అభినందన పత్రం




**అక్షర రేఖ న్యూస్ జూలై 23 ఆత్మకూర్** పట్టణంలోని శ్రీవాణి హై స్కూల్ 21 జూన్ అంతర్జాతీయ దినోత్సవం పురస్కరించుకొని హిందుస్తాన్ స్కౌట్ అండ్ గైడ్స్ శ్రీవాణి స్కూల్ పాఠశాల విద్యార్థులు యోగ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు విద్యార్థులు ఉపాధ్యాయులను అభినందిస్తూ భారత ప్రభుత్వం కేంద్ర సహాయ మంత్రి, ఆయుష్ మంత్రిత్వ శాఖ మరియు ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ శాఖ సహాయ మంత్రివర్యులు ప్రతాప్ రావు జాదవ్ వారిచే జారీచేసిన అభినందన పత్రాన్ని మంగళవారం పాఠశాల ప్రిన్సిపల్ లత గంగాధర్ అందుకున్నారు. ఈ సందర్భంగా మా పాఠశాలకు యోగా దినోత్సవ అభినందన పత్రం రావడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ సి సి విద్యార్థులు ఉపాధ్యాయ బృందం ఉన్నారు

## బాలశక్తి కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పన.




**(అక్షర రేఖ) పత్రిక ప్రకటన** మంగళవారం నిర్మల్ గ్రామీణ మండలం రత్నపూర్ కాండ్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజరు రామ్ గోపాల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎల్డిఎం మాట్లాడుతూ, విద్యార్థులంతా పాఠశాల స్థాయి నుంచే ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలన్నారు. బ్యాంకింగ్ వ్యవస్థను అర్థం చేసుకోవడం, సైబర్ నేరాల పట్ల అప్రమత్తత, పొదుపు, తదితర బ్యాంకింగ్ కార్యకలాపాలు అన్ని ఆర్థిక అక్షరాస్యతకు సంబంధించినవేనని అన్నారు. బ్యాంకింగ్ కార్యకలాపాకు వినియోగించే వివిధ రకాల ఫారములను గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థుల కుటుంబాల నిత్యజీవితంలో అవసరమగు పంట, విద్య, గృహ, వాహన, తదితర రుణాల వివరాలను అర్థమయ్యేలా విద్యార్థులకు చెప్పారు. విద్యార్థులకు పొదుపుపై అవగాహన కల్పిస్తూ భవిష్యత్తు కోసం ఆర్థికంగా ఇప్పటి నుంచే స్థిరమైన ప్రణాళికతో సన్నద్ధంగా ఉండాలన్నారు. చిన్నచిన్న పొదుపులను అలవాటు చేసుకోవాలని సూచించారు. నేటి సాంకేతిక యుగంలో ఎన్నో ఆర్థిక నేరాలు జరుగుతున్నాయని వాటిపట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. బ్యాంకు రుణాలు పొందుటలో కీలకపాత్ర వహించే సిబిల్ స్కోర్ విధానాన్ని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## మంగళవారం ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి సమీక్షా

సమావేశం రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పన శిక్షణ,గనుల శాఖ మంత్రి మరియు జిల్లా ఇంచార్జ్ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి నిర్వహించారు.




**అక్షర రేఖ న్యూస్, జూలై 22, సిద్దిపేట ప్రతినిధి.** ఈ సందర్భంగా మంత్రి వర్యులు మాట్లాడుతూ, రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం, రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం పంపిణీ, రైతు భరోసా, రైతు బీమా, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిధి 5 లక్షల నుండి 10 లక్షల రూపాయల వరకు పెంపు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ వంటి పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని. ప్రజలకు అవసరమైన వైద్య సదుపాయాలు అందించడం జరుగుతుందని, మెరుగైన విద్యను అందించే లక్ష్యంతో ప్రభుత్వం 10 వేల టీచర్ల నియామకం చేపట్టిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఇప్పటికే డైట్ చార్జెస్ పెంచిందని, సన్నబియ్యం పంపిణీ కొరకు 9 వేల కోట్లు ప్రభుత్వం ఖర్చు చేస్తోందని, నూతన రేషన్ కార్డు పంపిణీ చేయడంతోపాటు కుటుంబంలో కొత్తగా చేరిన వారికి కూడా రేషన్ కార్డు ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీ, నియోజక వర్గాల్లో అమృత్ స్కీం అమలు చేయాలని, జిల్లాలో నూతన రోడ్ల నిర్మాణానికి చర్యలు చేపడుతున్నామని, నీటి సరఫరాలో అంతరాయం లేకుండా చూడడం జరుగుతుందని అన్నారు. ప్రతి మూడు నెలలకోసారి డిఆర్సి సమావేశం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో యూరియా కొరత లేదని, ఎవరైనా యూరియా కృత్రిమ కొరత సృష్టించి, రైతులను ప్రలోభాలకు గురిచేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. సాగుచేసే ప్రతిఒక్క రైతుకు యూరియాను అందించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ప్రతి రైతుకు పంటరుణం అందించడం ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపతులలో అన్ని సౌకర్యాలు కల్పించామని పేద ప్రజలు ప్రైవేట్ హాస్పిటల్లకు వెళ్లి ఆర్థికంగా నష్టపోకుండా ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లేలా అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. 900 కోట్ల రూపాయలు ద్వారా వైద్య ఖర్చుల కోసం ప్రభుత్వం అందించడం జరిగిందన్నారు. డెంగ్యూ కేసులు పెరగకుండా వైద్యం అందించాలన్నారు. ప్రజల్లో ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం పెంచేలా చర్యలు తీసుకోవాలని, చికిత్స కొరకు హైదరాబాద్ వరకు రానవసరం లేకుండా స్థానిక ప్రభుత్వ దవాఖానల్లో చికిత్స అందించాలని ఆదేశించారు. గ్రామాలు, పట్టణాలలో శానిటేషన్ కార్యక్రమాలు రెగ్యులర్ గా నిర్వహించి దోమలు పెరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల అత్యవసర మందులను అందుబాటులో ఉంచి వైద్య సేవలు అందించాలన్నారు. దభూభారతి రెవిన్యూ సదస్సుల ద్వారా స్వీకరించిన దరఖాస్తులను పరిష్కరించాలని, అన్ని స్కూలల్లలో మౌలిక వసతులు కల్పించాలని పాఠశాల్లో అవుసరమైన వసతుల కోసం ప్రతిపదనలు పంపాలన్నారు. విద్యార్థుల హాజరు శాతం పడిపోకుండా పర్యవేక్షించాలని అన్నారు. స్కూల్ దశ నుండే విద్యార్థులకు సాఫ్ట్ స్కిల్స్ పెంపొందించాలన్నారు. సంక్షేమ హాస్టళ్ళలో అధికంగా విద్యార్థులు ప్రవేశం పొందితే అదనంగా వసతి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. గురుకుల విద్యాలయాలు, సంక్షేమ హాస్టళ్లు, అంగన్వాడీ లు, ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనం లో మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు. వర్షాలు కురుస్తున్నందున లక్ష్యం మేరకు 22.47 లక్షల మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. నిబంధనల ప్రకారం కరంట్ స్తంబాల షిఫ్టింగ్ చెయ్యాలని, విధ్యుత్ సరఫరాలో అంతరాయం రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మిషన్ భగీరథ ద్వారా అందించే త్రాగునీరు శుద్ధమైనవై ఉండాలని అన్నారు. కార్మికులందరికి లేబర్ కార్డు అందించాలని, కాంట్రాక్టర్ల ద్వారా ఇన్సూరెన్స్ చేపించాలని, న్యాక్ ద్వారా వృత్తినైపుణ్య ట్రైనింగ్స్ ఇవ్వాలని, ఉపాధికల్పనశాఖ ద్వారా రెగ్యులర్ గా ఉద్యోగమేళా నిర్వహించి ఉపాధి కల్పించాలన్నారు. సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు మాట్లాడుతూ టి హాబ్ 2 నెలలు నుండి ప్రధాన పరీక్షలు ఆగిపోయినాయని రెగ్యులర్గా పరీక్షలు జరిగేలా చర్యలు తీసుకోవాలని, 1000 హాస్పిటల్ నిర్మాణం 80% పూర్తయిందని మిగతా నిర్మాణం పూర్తి చేయించాలని, మెడికల్ కాలేజ్ హాస్టల్ నిర్మాణం పూర్తిచేయాలని, ఆయుష్ 50 బెడెడ్ ప్రారంభించాలని, సెంట్రల్ డ్రగ్స్ స్టోర్ ఓపెన్ చెయ్యాలని, బస్తీ దావఖనాల్లో ఇప్పించాలని, భూభారతి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచొద్దు. స్కూల్లో శానిటేషన్ వర్కర్స్ 4 నెలల జీతం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ జిల్లాలో బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీమ్ సంబంధించి పెండింగ్ లో ఉన్న 40 కోట్ల రూపాయల నిధులు విడుదల అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కొత్త ప్రభాకర్ దళిత బందు ఇవ్వాలని, అవసరమైన చోట కరంట్ పోల్స్ వేయించాలని కూడవెల్లి వాగు, దుబ్బాక కెనాల్ ద్వారా దుబ్బాక నియోజకవర్గం లోని రైతుల పంట పొలాలకు వాటర్ ఇవ్వాలని కోరారు. జిల్లా కలెక్టర్ హైమావతి మాట్లాడుతూ ఆయుష్ హాస్పిటల్ నిర్మాణం పూర్తయిందని, స్పెషల్ డ్రైవ్ ద్వారా 1 నెలలో భూభారతి రెవిన్యూ అంశాలను పూర్తి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు గరీమ అగ్రవాల్, అబ్దుల్ హామీద్, జిల్లా అధికారులు, ఆర్డీవోలు తదితరులు పాల్గొన్నారు.

## మైనంపల్లిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల వ్యాఖ్యలు సరికాదు

– మాజీ జడ్పీ వైస్ ఛైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, అక్షరరేఖ, జూలై 22:** మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మైనంపల్లి హన్మంత్ రావుపై బీఆర్ఎస్ పార్టీ కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు చేసిన వ్యాఖ్యలు సరికాదని, తాను తీవ్రంగా ఖండిస్తున్నట్లు మాజీ జడ్పీ వైస్ ఛైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొంగునూరి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఇటీవల మైనంపల్లిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు చేసిన వ్యాఖ్యలకు కౌంటర్‌గా మంగళవారం గండిమైసమ్మలోని తన కార్యాలయంలో బొంగునూరి ప్రభాకర్ రెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మైనంపల్లి బీఆర్ఎస్‌లో ఉన్నప్పుడు ఎమ్మెల్యే వివేక్, ఎమ్మెల్సీ రాజులు ఆయన సహాయం పొందారని, ఇప్పుడు ఆయననే విమర్శించే స్థాయికి ఎదగడం విడ్డూరంగా ఉందన్నారు. గతంలో బీఆర్ఎస్ బలోపేతానికి మైనంపల్లి ఎంతో కృషి చేశారని, మైనంపల్లి మంచితనం కలిగిన, అత్యంత ప్రజాదరణ కలిగిన వ్యక్తి అని, ఇప్పటికీ బీఆర్ఎస్ నుండి పలువురు నేతలు వచ్చి వారి పనులు చేయించుకుంటారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి రైతులకు 2 లక్షల రుణమాఫీలో భాగంగా ఏకకాలంలో రూ. 22 వేల కోట్లు రుణమాఫీ చేశారని, ఇది కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి ఘనత అన్నారు. ఇవేకాకుండా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం సీఎం రేవంత్ రెడ్డి, అహర్నిశలు పాటుపడుతున్నారని, కాంగ్రెస్ అభివృద్ధిని చూసి ఓర్వలేకనే సీఎం రేవంత్ రెడ్డిపై, కాంగ్రెస్ నాయకులపై బీఆర్ఎస్ నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని బొంగునూరి ప్రభాకర్ రెడ్డి మండిపడ్డారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు మాట్లాడే తీరు సరిగా లేదని, బాధ్యత గల పదవుల్లో ఉన్నప్పుడు హుందాగా మాట్లాడటం నేర్చుకోవాలని ఎమ్మెల్యే వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజులకు బొంగునూరి ప్రభాకర్ రెడ్డి హితవు పలికారు. 14 ఏళ్లు ఉద్యమం చేశానని చెప్పుకుంటున్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కేవలం తన కుటుంబ సభ్యులకే పదవులు తీసుకున్నారని, ఉద్యమంలో నిస్వార్థంగా పనిచేసిన ఎవ్వరినీ పట్టించుకోలేదని విమర్శించారు. ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు స్వార్థ రాజకీయాలు, కుటుంబ పాలన కొనసాగిస్తున్నాడని అన్నారు. హ్యాట్రిక్ ఎమ్మెల్యే అని చెప్పుకునే వివేకానంద్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కనీసం ఎవరికీ డబుల్ బెడ్ రూంలు ఇప్పించలేకపోయారని, కేవలం తన అనుచరులకు మాత్రమే ఇళ్లు వచ్చేట్లు చేశారని అన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజులు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని హితవు పలికారు. పత్రికా విలేకరుల సమావేశంలో శంభీపురం శంకర్, మాజీ సర్పంచ్ యాది రెడ్డి, తలారి యాదగిరి, తులసి రెడ్డి, కొత్త గూడెం యాదగిరి, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## 28న జరుగు బహిరంగ సభను విజయవంతం చేద్దాం

– రాష్ట్ర కార్యదర్శి రాసమల్ల కొమురయ్య పిలుపు




**రఘునాథపల్లి: అక్షర రేఖజులై :22** ఈ నెల 28వ తేదీన సిద్ధిపేటలో జరిగే భారీ బహిరంగ సభను అన్నిరంగాల కార్మికులు హాజరై విజయవంతం చేద్దాం అని టీబీఎస్ఆర్ కేవిస్ రాష్ట్ర కార్యదర్శి రాసమల్ల కొమురయ్య పిలుపునిచ్చారు. భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దరిపల్లి చంద్రన్న పిలుపు మేరకు ఈ నెల 28వ తేదీన సిద్ధిపేటలో జరిగే భారీ బహిరంగ సభ వాల్పోస్టర్ను మంగళవారం రఘునాథపల్లి మండల కేంద్రంలో వాల్ పోస్టర్ట్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆసంఘం రాష్ట్ర 'కార్యదర్శి రాసమల్ల కొమురయ్య హాజరై మాట్లాడుతూ ఈసభకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి హాజరువుతున్నారని 14 రంగాల కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని ప్రతి కార్మికుడు ఒక ' కంకణబద్ధంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కడారి శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు మడి కంటి సోమన్న, స మైక్య పెయింటర్ అసోసియేషన్ మండల అధ్యక్షులు ఎడ్ల యాకస్వామి. మండల ప్రధాన కార్యదర్శి కొయ్యడ యాదగిరి, మాజీ మండల అధ్యక్షులు కందుల గణేష్, మండల ప్రచార కార్యదర్శి సింగపురం బిక్షపతి, మండల ప్రచార కార్యదర్శ దామెర అబ్బయ్య, మండల కార్యదర్శి మేకల యాదగిరి. మేకల గట్టు గ్రామ అధ్యక్షులు మన్యం చంద్రయ్య, తూడి రామచందర్. కార్పెంటర్ అసోసియేషన్ మండల కార్యదర్శి బతోజ్ నరసింహ చారి. గుడిపాటి ఐలయ్య తదితర కార్మికులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేసిన రెయిన్బో యూత్




**తరిగోప్పులబీ జనగామ జిల్లా ( అక్షర రేఖ ) జూలై : 22** తరిగోప్పుల: మండలంలోని అక్కరాజుపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన భోగం ఆగయ్య (70) ఇటీవల అనారోగ్యంతో మరణించారు . విషయం తెలుసుకున్న రెయిన్బో యూత్ ఆద్వర్యంలో మృతుని కుటుంబాన్ని పరామర్శించి రెయిన్బో యూత్ అసోసియేషన్ సభ్యులు తరుపున 25 కిలోల బియ్యం నిత్యావసర సరుకులు కుమారులు కనుకయ్య శ్రీను లకు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో యూత్ అధ్యక్షులు భోగం అనూప్, జొన్నగోని రాజు, సభ్యులు మంచినీళ్ల హరి ప్రసాద్, అక్తర్ తదితరులు పాల్గొన్నారు.





# అడవి చాటు అక్రమం...

## పోడు కొట్టిస్తున్నది ఎవరు.!?

### కేసులు గిరిజనులకి.! భూములు అగ్రవర్ణాలకు..

### కమిషన్ల మాటను అడవి అంతా అవినీతిమయం

### అటవీశాఖ అధికారులపై పలు అనుమానాలు..

### అంతా ఒక్కటై దోచుకుంటున్నారని ఆరోపణలు..

**మణుగూరు/అశ్వాపురం, జులై 21, అక్షర రేఖ** అడవుల పరిరక్షణకై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పకడ్బందీ చట్టాలను అమలు చేయాలని ఆదేశాలిస్తున్నప్పటికీ కొందరు అవినీతి అధికారుల వలన అడవి అంతా అన్యక్రాంతమైపోతుందనే ఆరోపణలు వెల్లడవుతున్నాయి. కొందరు రాజకీయ నాయకుల అండదండలతో అడవి పై కన్నేసిన అగ్రవర్ణాల పెద్దలు అటవీ అధికారులతో చీకటి ఒప్పందాలు చేసుకొని అమాయకమైన గిరిజనులతో పోడు సాగు చేయిస్తున్నారనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికే కొందరు అధికారులను ఉన్నతాధికారులు సస్పెండ్ చేసినప్పటికీ పోడు అక్రమ సాగు మాత్రం ఆగడం లేదు. అశ్వాపురం రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలోని గొందిగూడెం, తుమ్మలచెరువు, మల్లెలమడుగు, వెంకటాపురం, కొత్తూరు ప్రాంతాలు కాగా ముఖ్యంగా కృష్ణ సాగర్, ఇరవెండి, సారపాక, నెల్లిపాక ప్రాంతాల్లో పెద్ద మొత్తంలో పోడుసాగు చేయిస్తూ అటవీ భూములను కొల్లగొడుతున్నారని సమాచారం. అటవీ ప్రాంతంలో పోడు విపరీతంగా కొడుతున్నప్పటికీ అధికారులు ఒకరిద్దరు బీట్ ఆఫీసర్లను సస్పెండ్ చేసి చేతులు దులుపుకుంటున్నారు తప్ప పూర్తిస్థాయిలో పోడు సాగును అరికట్టడంలో విఫలమయ్యారని తెలుస్తోంది. భూములు పెద్దలకి కేసులు గిరిజనులకి... రాజకీయ నాయకుల కబంధహస్తాల్లో చిక్కి కొందరు గిరిజనులు కేసుల పాలవుతున్నారని తెలుస్తోంది. పోడు కొట్టమని వారిని కొందరు అగ్రవర్ణాల నేతలు ప్రోత్సహిస్తూ చివరకు ఫారెస్ట్ అధికారులకు చిక్కినప్పుడు మాత్రం తమకేమీ తెలియదన్నట్టుగా వ్యవహరిస్తూ గిరిజనులను కేసులలో ఇరికిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని కొందరు గిరిజన నేతలు వాపోతున్నారు. ఈ ప్రాంతాల పై కన్నేసిన కొందరు రాజకీయ పెద్దలు భూములను కాజేసి గిరిజనులతో పోడు సాగు చేయిస్తూ వారి ప్రభుత్వం రాగానే అధికారులకు పట్టాలు చేయమని ఆదేశాలు జారీ చేస్తూ అక్రమ పట్టాలు చేసుకున్న ప్రబుద్ధులు ఎందరో ఉన్నారు. కానీ అంత కష్టపడ్డ గిరిజనులకు మాత్రం పోడు సాగు విషయంలో న్యాయం జరగకపోగ కేసుల పాలవుతున్నారు. ఇంత జరుగుతున్న అధికారులు మాత్రం రాజకీయ నాయకులు చెప్పినట్టు వింటూ వారి వృత్తి ధర్మాన్ని మంట గలిపిస్తుండడంతో అమాయకమైన గిరిజనులుక అబాసు పాలవుతున్నారు.


**అధికారులపై పలు అనుమానాలు..??**

అశ్వాపురం ఫారెస్ట్ రేంజ్ పరిధిలో పనిచేస్తున్న అటవీశాఖ అధికారులు పెద్ద మొత్తంలో అవినీతికి పాల్పడుతున్నట్లు ఆరోపణలు విలపిస్తున్నాయి. నర్సరీలో మొక్కలను పెంపకంలో అశ్రద్ధ నుండి అడవిలో అక్రమపోడు సాగు చేసే వరకు వీరి హస్తం ఉందని పలువురు చర్చించుకుంటున్నారు. ముఖ్యంగా కృష్ణ సాగర్, నెల్లిపాక, జగ్గారం రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలో పెద్ద మొత్తంలో పోడు సాగు జరిగిన విషయం వీరికి తెలియదా.! లేక తెలిసి తెలియనట్టు వదిలేస్తున్నారా అనేది వారి నిబద్ధతను ప్రశ్నించేలా చేస్తుంది. అంతేకాక ఇటుక బట్టీల్లో పెద్ద మొత్తంలో కలప స్మగ్లింగ్ జరుగుతున్న వారెందుకు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారో వారికే తెలియాలి. ఇటుక బట్టీల అక్రమ వ్యాపారాన్ని వారు ఆర్థిక వనరుగా మలుచుకొని నెలవారి మామూలు తీసుకుంటున్నారని విశ్వసనీయ సమాచారం. కలప పెద్ద మొత్తంలో వాడుతున్న వాటిని పట్టించుకున్న పాపాన పోలేదనే విమర్శలు అటవీశాఖ అధికారులపై ఉన్నాయి. ఏది ఏమైనప్పటికీ ఉన్నతాధికారులు పూర్తిస్థాయిలో అశ్వాపురం రేంజ్ పరిధిలోని అధికారులపై దృష్టిస్తారిస్తే మరెన్నో విషయాలు బహిర్గతం అయ్యే అవకాశం ఉంది.ం

# రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పలు అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో జిల్లాకలెక్టర్లు

## కీలకంగావ్యవహరించాలిలి

**జనగామ జిల్లా/ అక్షర రేఖ) జులై:22** ఆయా సంక్షేమ ఫలాలు పేద ప్రజలకు చేరే విధంగా తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్,కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వివిధ శాఖల ముఖ్య కార్యదర్శులు, విభాగాధిపతులతో అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రగతిని సమీక్షించారు. కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి అదనపు కలెక్టర్ లు (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్, సంబధిత అధికారులతో కలిసి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పాల్గొన్నారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, భూభారతి, వివిధ రెసిడెన్షియల్ స్కూళ్లలో భోజన, మౌలిక వసతుల ఏర్పాటు, వనమహోత్సవంలో మొక్కలు నాటడడం, మహాలక్ష్మి పథకం తదితర అంశాలపై సమీక్ష చేశారు. రాష్ట్ర మంత్రులు వివిధ అంశాల వారీగా జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వ లక్ష్యాల మేరకు కలెక్టర్లు, అధికారులు నిర్విరామంగా కృషి చేయాలని తెలిపారు. ఈసందర్భంగా మంత్రులు మాట్లాడుతూ ప్రజాపాలనలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో ఈ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిందని, క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్లు, అధికారులు ముఖ్య పాత్ర పోషించాలని, పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న ఎన్నో పథకాల ఫలితాలను వారికి అందే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, దానికగుణంగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని మంత్రులు స్పష్టం చేశారు. సంక్షేమ హాస్టళ్లలో నాణ్యమైన భోజనం సరఫరా... ముఖ్యమంత్రి ఆదేశాలకనుగుణం సాంఘిక,ఎస్టీ, బిసి, మైనారిటీ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, హాస్టళ్లలో నిర్వాహణపై ఎప్పుటికప్పుడు తనిఖీలు నిర్వహించి వారంలో ఒక్కరోజు అధికారులందరూ ఆ హాస్టళ్లలో బస చేయాలని కలెక్టర్లను మంత్రులు ఆదేశించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లకు వీటి నిర్వాహణపై పలు సూచనలు చేశారు. పెంచిన డైట్ ఛార్జీలకు అనుగుణంగా నాణ్యమైన భోజన వసతి కల్పించాలని ఆదేశించారు. హాస్టళ్లలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు కల్పించాలని, వారి నుంచి ఎలాంటి ఫిర్యాదులు రావొద్దని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ లు జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. హాస్టళ్ల ప్రాంగణాల్లో పచ్చదనం పరిశుభ్రతల్లో భాగంగా శానిటేషన్‌ను చేపట్టాలని, అన్ని జిల్లాల్లో కోడి గ్రుడ్ల టెండర్స్ ప్రక్రియను త్వరలో పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో





నెలకోసారి పేరెంట్స్ కమిటీ మీటింగ్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా సుమారు 200 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేశారని, ఈ సందర్భంగా 97 బస్సు డిపోలు, 321 బస్‌స్టేషన్లలో వేడుకలను నిర్వహించాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ప్రగతి సాధించాలి.. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వ లక్ష్యాల మేరకు అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌరసంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇళ్ల నిర్మాణంలో ఇసుక కొరత లేకుండా కలెక్టర్లు తగు చర్యలు తీసుకోవాలని, ఇసుక రవాణాలో లబ్ధిదారుడినికి ఉచితంగా అందజేయాలని, ఇసుక రవాణా విషయంలో లబ్ధిదారునికి ఎలాంటి భారం కలుగకుండా చూడాలని కలెక్టర్లను మంత్రి ఆదేశించారు. ప్రతి వారం దీనిపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రగతిని సమీక్షిస్తానని మంత్రి అన్నారు. భూభారతిలో నమోద్కైన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్లను ఆదేశించారు. నిబంధనలకు అనుగుణంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయిలో విరివిగా మొక్కలు నాటాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు కావలసిన ఇసుకను సూర్యాపేట నుండి తెప్పిస్తున్నామని, ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నందున ఇసుక కొరత రాకుండా ఉండేందుకు నల్గొండ జిల్లా నుండి కూడా ఇసుకను కేటాయించాలని కోరారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ అధికారులతో సమీక్షిస్తూ...జిల్లాకు కేటాయించిన 30లక్షల 50 వేల మొక్కల లక్ష్యాలను సాధించేందుకు వన మహోత్సవం కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టాలన్నారు. ఇంటింటికి ఆరు మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని వేగవంతంగా చేపట్టాలన్నారు. వర్షాలు కురుస్తున్నందున వన మహోత్సవ కార్యక్రమాన్ని గ్రామస్థాయిలో చేపడుతూ అవగాహన పెంపొందించాలన్నారు. గ్రామాలలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలోనూ హాస్పటల్ లో ఖాళీ ప్రదేశాలలో మొక్కలు నాటించాలన్నారు. అవెన్యూ ప్లాంటేషన్ లో ఏర్పడిన గ్యాపులలో మొక్కలను నాటింప చేసి ఖాళీలను భర్తీ చేయాలన్నారు. రోజువారీగా నాటిన మొక్కల లక్ష్యాలను పోర్టల్ లో నమోదు చేస్తూ నివేదిక రూపంలో ప్రతిరోజు అందజేయాలన్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు విస్తృతంగా పర్యటించి తనిఖీలు చేపట్టాలని అదేవిధంగా వ్యవసాయ శాఖ అధికారులు కూడా పెస్టిసైడ్స్ షాపులను తనిఖీ చేయాలన్నారు. నోటీసు బోర్డులను పరిశీలించి స్టాక్ ను పర్యవేక్షించాలన్నారు. రిజిస్టర్ లో ఉన్న నమోదును పరిశీలిస్తూ స్టాక్ ను అంచనా వేయాలన్నారు. ఎరువులు విత్తనాల కొరత రాకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకుంటూ నిరంతర పర్యవేక్షణ చేపట్టాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా పరిషత్ సీఈవో మాధురి షా, డిప్యూటీ కలెక్టర్ సుహాసిని ఆర్డిఓ గోపి రామ్, కొమురయ్య, డి ఆర్ డి ఓ వసంత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయం

**తరిగోప్పుల: జనగామ జిల్లా ( అక్షర రేఖ ) జూలై : 22** తరిగోప్పుల మండలం అక్కరాజుపల్లి గ్రామంలో జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షుడు మరియు నియోజవర్గ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు వగలబొయిన యాదగిరి ఆద్వర్యంలో అక్కరాజుపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు జొన్నగోని నరసిములు అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం అని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కలిపించిన ఘనత ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దక్కిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీ, సర్పంచులు మరియు జడ్పీటీసీ లుగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలలోకి తీసుకు వెళ్ళవలసిన అవసరం ప్రతి కార్యకర్తలపై ఉండాలి అని అన్నారు. రైతులకు రెండు లక్షలు రుణమాఫీ చేసి, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వంకే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ వీరేందర్ మాట్లాడుతూ గత పది సంవత్సరాల బి ఆర్ ఎస్ పాలనలో ఉమ్మడి నర్మెట మండలంలో 80 డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చి మాత్రమే చేతులు దులుపుకున్నారని, అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిన్నర కాలంలో ఒక్క తరిగొప్పుల మండల కేంద్రంలో 200 పై చిలుకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందని, ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న స్థానిక ఎన్నికల్లో పట్టం కట్టాలని ముఖ్య కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడడం జరిగినది, గత 30 సంవత్సరాల నుంచి పోరాడుతున్న ఎస్సీ వర్గీకరణను, అదేవిధంగా బీసీ కులగలను చేసిన ఏకైక ప్రభుత్వం దమ్మున్న నాయకుడు శ్రీ రేవంత్ రెడ్డి గారిని, దేశంలోనే %౦౩% వర్గీకరణ మరియు కుల గణన అదే విధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నటువంటి ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అది తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో గౌరవ



ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో అమలవుతున్న సంక్షేమ పథకాలకు ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక ప్రతిపక్ష పార్టీ నాయకులు చేస్తున్నటువంటి తప్పుడు ప్రచారాలను నమ్మి ప్రజలు మోసపోవద్దు అని ప్రజలను ఉద్దేశించి మాట్లాడడం జరిగినది. ఈ కార్యక్రమంలో తరిగొప్పుల మండల కేంద్రంలోని జనగామ జిల్లా జనరల్ సెక్రెటరీ బృంగి శివకుమార్, చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అర్జుల పోసి రెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షులు మంద చంద్రయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎరవెల్లి పోచయ్య,మండల కిసాన్ సెల్ అధ్యక్షులు కాల్వరాజు, మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి యాకూబ్, తరిగొప్పుల మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి కత్తుల కొమురయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అర్జుల అరుణ్ రెడ్డి, తరిగొప్పుల మండల ఉపాధ్యక్షులు కత్తుల సాయి రెడ్డి, మండల మాజీ అధ్యక్షులు చిలువేరు సంపత్, మండల మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వెంకటేష్, తరిగొప్పుల మండల బీసీ సెల్ ఉపాధ్యక్షులు షెట్టి సదయ్య, అంక్షాపురం గ్రామ శాఖ అధ్యక్షులు చినముర్తి యాదగిరి, మాన్సింగ్ తండా గ్రామ శాఖ అధ్యక్షులు లకావత్ రవి, అక్కరాజుపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు జొన్న గోని నరసింహులు, అక్కరాజుపల్లి గ్రామ శాఖ ఉపాధ్యక్షులు మంచినీళ్ల సురేష్, అక్క రాజు పల్లి తాజా మాజీ సర్పంచ్ అమ్మిశెట్టి వీరేందర్, అక్కరాజుపల్లి మాజీ సర్పంచ్ రామరాజు, అక్కరాజుపల్లి గ్రామ శాఖ సోషల్ మీడియా ఇన్చార్జ్ మంచినీళ్ళ వెంకటస్వామి, అక్కరాజుపల్లి యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు భోగం చిరంజీవి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గోరంతల వీరన్న, పల్చని రమేష్, గాలి రాజు,గొలుసుల ఐలయ్య, గొలుసుల రాజు, అంకం ఆనందం, బుస కిష్టయ్య, కందారపు బ్రహ్మాచారి, పుర్మని రమేష్, బూస సంపత్, సుంకరి ఈశ్వరయ్య, మంచినీళ్ల గాలయ్య, గాలి ఐలయ్య, మంచినీళ్ల కృష్ణ, పల్చని పరమేష్, భాష్యం రమేష్, బైరి నరేష్, పాకనాటి యాదగిరి, పాశం కిష్టయ్య, యువజన నాయకులు, అంకంరాజు, భోగంఅనూప్, కుమ్మరి కుమార్, ఆకుల అనిల్, బొమ్మెన రమేష్, కేశంకుమార్, మంచినీళ్ళ రమేష్, బొల్లుశేఖర్, మరియు తరిగొప్పుల మండల కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎడ్ల నవీన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని శాఖల సమన్వయంతో సమిష్టి కృషితో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలిద్దామని పిలుపు....

ఆపరేషన్ ముస్కాన్ కార్యచరణ లో అన్ని శాఖల అధికారులతో సమావేశం ఏర్పాటు.

ఓపెన్ స్కూల్ సొసైటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాల్ పోస్టర్ ఆవిష్కరణ

జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు ఐపీఎస్




**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, జూలై 22(అక్షర రేఖా న్యూస్):** రాష్ట్రవ్యాప్తంగా జూలై 1 నుండి ఆపరేషన్ ముస్కాన్ ప్రారంభమైన సందర్భంగా 20 రోజుల వ్యవధిలో మెదక్ జిల్లాలో అన్ని శాఖల సమన్వయంతో ఆపరేషన్ ముస్కాన్ దిగ్విజయంగా కొనసాగుతుందని, అన్ని శాఖల సమిష్టి కృషితో బాల కార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలిద్దామని జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు ఐపిఎస్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఈరోజు పోలీసు కార్యాలయం నందు ఏర్పాటు చేసిన వివిధ శాఖల సమన్వయంతో సమావేశంలో జిల్లా ఎస్పీ గారు ముఖ్యఅతిథిగా పాల్గొని సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లాలో ముఖ్యంగా హొటల్లు నందు, ఇటుక బట్టీల నందు, నిర్మాణ పనుల నందు, వ్యాపార సముదాయాల నందు పనిచేస్తున్న బాల కార్మికులను గుర్తించి వారిని తల్లిదండ్రులకు గాని సంరక్షణ గృహాలకు కానీ చేర్చి యజమానులపై తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా పిల్లల బాల్యంబడులకు అంకితం కావాలని, కార్మికులుగా కర్షకులుగా కొనసాగరాదని సూచించారు. ఇప్పటివరకు జిల్లాలో 84 మంది బాలలను రక్షించి తల్లిదండ్రులకు మరియు సంరక్షణ స్థలాలకు చేర్చడం జరిగిందని. జిల్లా వ్యాప్తంగా మొత్తం 50 కేసులను నమోదు చేసినట్లు, బాల కార్మికులను పనిలో ఉంచుకుంటున్న వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమం నెల రోజుల పాటు నిర్వహించనున్నట్లు అన్ని శాఖల సమిష్టి కృషితో కొనసాగాలని ప్రతిరోజు జిల్లాలోని అన్ని మండల కేంద్రాలను గ్రామాలను సందర్శిస్తూ బాల కార్మికులను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. తరవాత ఓపెన్ స్కూల్ సొసైటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాల్ పోస్టర్ను జిల్లా ఎస్పీ గారు ఆవిష్కరించారు. చదువును మధ్యలో మానేసిన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవలన్నారు.ఓపెన్ స్కూల్ లో చదివిన ఎంతో మంది విద్యార్థులు ఉన్నతమైన ఉద్యోగాలు సాధించారాని అన్నారు. రెగ్యులర్ కోర్సుస్ కు సమానమైన అవకాశాలన్ని కూడా ఓపన్ స్కూల్ లో చదువుకున్న విద్యార్థులకు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ శ్రీ ఎస్ మహేందర్ గారు మరియు శ్రీమతి కరుణ శ్రీ గారు మరియు చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ చైర్మన్ ఉప్పలయ్య గారు మరియు లేబర్ డిపార్ట్మెంట్ మరియు ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ నుండి రాజు గారు మరియు ఇన్స్పెక్టర్ మధు సుధన్ గౌడ్ గారు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## కమిషనరేట్ పరిధిలోఈరోజు సాయంత్రం 5 గంటల నుంచి 8 గంటల వరకు సర్ప్రైజ్ వాహనాల తనిఖీలు నిర్వహించడం జరిగింది.



**అక్షర రేఖ న్యూస్ , జూలై 22, సిద్దిపేట ప్రతినిధి** రోడ్డు ప్రమాదాల నివారణ గురించి అక్రమ రవాణా నివారణ గురించి, వాహనాల తనిఖీ నిర్వహించడం జరిగింది జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 68 నమోదు చేయడం జరిగింది విథౌట్ నెంబర్ ప్లేట్స్, త్రిబుల్ రైడింగ్, అధిక వేగంతో వాహనాలు నడిపే వారిపై, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారిపై, సరియైన ధ్రువపత్రాలు లేని వారిపై, ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించని వారిపై ఎం వి యాక్ట్ ప్రకారం 410 కేసులు నమోదు చేయడం జరిగింది పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపిఎస్ మేడమ్ గారు ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మేడమ్ గారు మాట్లాడుతూ సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో రాజీవ్ రహదారిపై మరియు ఇతర రహదారులపై నిన్న సాయంత్రం నుండి రాత్రి వరకు ప్రత్యేకంగా వాహనాల తనిఖీ నిర్వహించడం జరిగింది. వాహనాల తనిఖీలలో డ్రంక్ అండ్ నివారణ గురించి మరియు డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలు అక్రమ రవాణా నివారించడం గురించి తదితర అంశాలను దృష్టిలో ఉంచుకొని జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీ నిర్వహించడం జరిగిందన్నారు. తరచుగా సర్ప్రైజ్ వాహనాల తనిఖీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల కోసం పార్టీ శ్రేణులు సిద్ధం కావాలి

బి ఆర్ ఎస్ ఎన్నికల క్లస్టర్ ఇంచార్జీలు: ఇమ్మడి శ్రీనివాస్ రెడ్డి, చింతకింది సురేష్



**తరిగోప్పుల : జనగామ జిల్లా ( అక్షర రేఖ ) జూలై : 22** తరిగొప్పుల మండల, గ్రామంలో బా రా స స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్నికల క్లస్టర్ ఇన్చార్జ్ ఇమ్మడి శ్రీనివాస్ రెడ్డి గారు మరియు చింత కింది సురేష్ హాజరై తరిగొప్పుల గ్రామ శాఖ అధ్యక్షులు అంకం రాజారాం ఆధ్వర్యంలో ముందస్తు ఎన్నికల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ క్రమంలో క్లస్టర్ ఇంచార్జీ మాట్లాడుతు స్థానిక సంస్థల ఎన్నికల కోసం పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలాన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కాంగ్రెస్ చేస్తోన్న మోసాలతో పాటు రేవంత్ రెడ్డి ప్రభుత్వ అవినీతి, అప్రజాస్వామిక విధానాలను గ్రామాల ప్రజలలోకి తీసుకు వెళ్లాలని సూచించారు. రేవంత్ రెడ్డి పాలనలో గ్రామాలు అస్తవ్యస్తంగా మారిన పారిశుధ్యం గురుంచి, బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలులో చిత్తశుద్ధి లేని కాంగ్రెస్ పార్టీ వైఖరి గురించి ప్రజలకు విడమీర్చి చెప్పాలన్నారు. ముందస్తు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మరియు సర్పంచులు స్థానాలలో బా రా స పార్టీ అభ్యర్థులను గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తరిగొప్పుల మండలం బి ఆర్ ఎస్ అధ్యక్షులు పింగిలి జగన్మోహన్ రెడ్డి, అధికార ప్రతినిధి చిలువేరు లింగం, మాజి జడ్పీటీసీ వెంకట్ రెడ్డి, మాజి వైస్ ఎంపీపీ చెన్నూరి ప్రమీల సంజీవులు,మాజి సర్పంచ్ ప్రభుదాస్, ఉప సర్పంచ్ అంకం శ్రీనివాస్, మాజి జుమ్లాల్, ఏడేళ్లి శ్రీనివాస్ రెడ్డి, బెల్లం రాజు, మండల యూత్ అధ్యక్షులు మల్యాల సుధీర్, వంగ రామరాజులు, బుస యాదగిరి, పాండ్యల రాజు, నేతుల సత్తయ్య, సాయిల్ల రాజు, టోనీ, వెంకట్ రాజయ్య, ఎదునూరి నర్సిములు, ఆవుల సంపత్, పెద్ద ఉప్పలయ్య, కుమార్, కాత కిరణ్, చింతల జైపాల్, ఉప్పలయ్య, వంగ భీమయ్య,ఆవుల కనకయ్య, పరుమని కొమురయ్య, గొలుసుల రాజు, సారయ్య, బత్తుల రాజు, ఆవుల సంపత్, సొంటెక్క ఓదెలు, గొలుసుల అంజయ్య, గాజ్వెల్ సత్తయ్య, మూడవత్ భీమా, మోహన్, మరియు తరిగొప్పుల బి ఆర్ ఎస్ సోషల్ మీడియా కొండ కుమార, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో భారీ చేరికలు

**సిద్దిపేట :** సిద్ధిపేట జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జ్ మంత్రి వివేక్ వెంకటస్వామి సమక్షంలో భారీగా ఇతర రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆదర్శాలు, నాయకత్వం పట్ల నమ్మకంతో ప్రజలు, నాయకులు పెద్ద ఎత్తున కాంగ్రెస్ వైపు ఆకర్షితులవుతున్నారని తెలిపారు. సిద్ధిపేట జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేయడంలో కొత్తగా చేరిన నాయకుల పాత్ర కీలకమని అన్నారు. రాష్ట్రంలో ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని మంత్రి తెలిపారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి అన్ని విధాలా మద్దతుగా నిలబడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నేతలు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హోంగార్డులకు ఇంకా జీతాలు చెల్లించకపోవడం సిగ్గుచేటు

**ప్రతి నెలా ఇదే తీరు.. పట్టించుకునే వారే లేరు:మాజీ మంత్రి హరీశ్‌రావు**

హైదరాబాద్ : నెల ముగింపునకు వస్తున్నా రాష్ట్రంలోని హోంగార్డులకు ఇంకా జీతాలు చెల్లించకపోవడం సిగ్గుచేటు అని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు.. రాష్ట్రంలోని హోంగార్డు సోదరుల ఆవేదన వినపడడం లేదా అని సోషల్ మీడియా ఎక్స్(ట్విట్టర్) వేదికగా సీఎం రేవంత్‌రెడ్డిని ఆయన ప్రశ్నించారు. నెల మొదలై 22 రోజులు గడుస్తున్నా హోంగార్డులకు జీతాలు చెల్లించకపోవడం సిగ్గుచేటు అన్నారు.చిన్న జీతాలపైనే ఆధారపడి జీవిస్తున్న హోంగార్డులు, చేతిలో చిల్లిగవ్వలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. భద్రాది కొత్తగూడెం, మెదక్, మహబూబ్ నగర్, వనపర్తి, జగిత్యాల, వరంగల్, ం

## పల్లా చిత్రపటానికి పాలాభిషేకం

ఎమ్మెల్యే కోటలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు



**తరిగోప్పుల : జనగామ జిల్లా ( అక్షర రేఖ ) జూలై : 22** తరిగోప్పుల మండలంలోని అన్ని గ్రామాల నిరుపేదలకు ఎమ్మెల్యే కోటలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల పట్టా పత్రాలు ఇటీవల మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు పింగళి జగన్మోహన్ రెడ్డి సమక్షంలో అందజేయడం జరిగింది. అందుకుగాను ఈ రోజు ఉదయం మండలంలోని ప్రధాన చౌరస్తాలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఆద్వర్యంలో జనగామ నియోజవర్గ బారాస ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తోనే సాధ్యమని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోహన్ రెడ్డి, అధికార ప్రతినిధి చిలువేరి లింగం అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ఆవరణంలో జనగామ ఎమ్మెల్యే అభివృద్ధి ప్రదాత పల్లా రాజేశ్వర్ రెడ్డి కృషి తోటి మండల నికి 80 ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయి... అందులో 62 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే ఆదేశాల మేరకు పోస్టింగ్ కాపీలు అందజేయడం జరిగింది. పేదలను గుర్తించి ఎమ్మెల్యే కోట నుంచి వచ్చిన ఇందిరమ్మ ఇండ్లను పేదలకు అందజేసిన పల్లా రాజేశ్వర్ రెడ్డి గారికి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పింగిళి జగన్మోహన్ రెడ్డి, అధికార ప్రతినిధి చిలువేరి లింగం, పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పింగిళి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ..... బీఆర్ఎస్ పార్టీపై తప్పుడు ప్రచారం చేసిన కాంగ్రెస్ పార్టీకి స్థానిక ఎన్నికల్లో గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఇటీవల జరిగిన ప్రమాదంలో చికిత్స పొందుతూ ప్రతినిత్యం మండల అభివృద్ధిపై అధికారులతో చర్చించి అనేక కార్యక్రమాలు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో ప్రారంభించిన ఘనత జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికే దక్కుతుందని తెలిపారు. అనంతరం అధికార ప్రతినిధి చిలివేరి లింగం మాట్లాడుతూ... నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ... ప్రతి పేదల కుటుంబాలను అభివృద్ధి పరిచే విధంగా, పార్టీలకు అతీతంగా నిత్యం ప్రజల శ్రేయస్సు కొరకే పోరాడుతున్న మన ప్రియతమ నాయకుడు పల్లా రాజేశ్వర్ రెడ్డి దొరకడం మనం చేసుకున్న పుణ్యం అని కొనియాడారు. అబద్ధాలు చెప్పి ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల విషయంలో పేదలకు ఉపయోగపడే ఇళ్లను కేవలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకే లబ్ధి చేకూరే విధంగా చేయడం సిగ్గుచేటు అని హేళన చేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్చార్జి మాజీ పి ఎ సి ఎస్ చైర్మన్ ఇమ్మడి శ్రీనివాస్ రెడ్డి, చింతకింది సురేష్, మండలం బి ఆర్ ఎస్ అధ్యక్షులు పింగిలి జగన్మోహన్ రెడ్డి, అధికార ప్రతినిధి చిలువేరు లింగం, మాజి జడ్పీటీసీ వెంకట్ రెడ్డి, మాజి వైస్ ఎంపీపీ చెన్నూరి ప్రమీల సంజీవులు, మాజి సర్పంచ్ ప్రభుదాస్, ఉప సర్పంచ్ అంకం శ్రీనివాస్, మాజి జుమ్లాల్, ఏడేళ్లి శ్రీనివాస్ రెడ్డి, బెల్లం రాజు, యూత్ అధ్యక్షులు మల్యాల సుధీర్, వంగ రామరాజులు, బుస యాదగిరి, పాండ్యల రాజు, నేతుల సత్తయ్య, వెంకట్ రాజయ్య, ఎదునూరి నర్సిములు, ఆవుల సంపత్, పెద్ద ఉప్పలయ్య, కుమార్, కాత కిరణ్, చింతల జైపాల్, ఉప్పలయ్య, ఆవుల కనకయ్య, పరుమని కొమురయ్య, గొలుసుల రాజు, సారయ్య, బత్తుల రాజు, ఆవుల సంపత్, సొంటెక్క ఓదెలు, గొలుసుల అంజయ్య, గాజ్వెల్ సత్తయ్య, మూడవత్ భీమా, పి మోహన్, మండలం గ్రామ సర్పంచులు, అబ్దుల్ నాగారం, రామరాజుపల్లి, సోలిపూర్, బొంతగట్టు నాగారం, బోత్తలాపర్రె, తరిగొప్పుల మండలం బి ఆర్ ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ కొండ కుమార్, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు ఫాల్గొన్నారు,

## జూలై 25 నుండి ఆగస్టు 10 వరకు జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో పండుగ వాతావరణంలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి పటిష్ట కార్యచరణ ప్రణాళిక రూపొందించాలి

: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, జూలై 22(అక్షర రేఖా న్యూస్):** మంగళవారం జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, భూభారతి, వివిధ రెసిడెన్షియల్ స్కూళ్లలో భోజన, మౌలిక వసతుల ఏర్పాటు, వనమహోత్సవంలో మొక్కలు నాటడడం,మహాలక్ష్మి పథకం తదితర అంశాలపై కలెక్టర్ సమీక్ష చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల పురోగతిలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని తెలిపారు ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిందని, క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరువ చేసేందుకు లక్ష్యాలకు అనుగుణంగా నిర్విరామంగా కృషి చేయాలన్నారు వన మహోత్సవ కార్యక్రమాన్ని వేగం పెంచి ప్రత్యేక కార్యాచరణ ద్వారా 15 రోజుల్లో పూర్తిస్థాయిలో లక్ష్యాన్ని సాధించాలన్నారు. వనమహోత్సవం టార్గెట్ పూర్తి అయిన దగ్గర జియో టాకింగ్ తప్పనిసరి అని తెలిపారు. నేషనల్ హైవేస్ పూర్తి అయిన దగ్గర ప్లాంటేషన్ కార్యక్రమం పూర్తిచేయాలని, దేవాలయ భూముల్లో ప్లాంటేషన్ విషయంపై దృష్టి సారించాలన్నారు, దేవాలయ ఆవరణలో బయో ఫెన్సింగ్ కింద చెట్లు నాటే కార్యక్రమం చేపట్టాలన్నారు ఇందిరమ్మ ఇండ్ల పురోగతి సాధించాలని మార్కింగ్ చేసుకుని ఇండ్ల నిర్మాణం త్వరితగతిన చేపట్టే విధంగా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలన్నారు హాస్టల్స్ రెసిడెన్షియల్ పాఠశాలను ప్రత్యేక ప్రణాళిక ద్వారా అధికారులు సందర్శించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వివిధ సంక్షేమ పాఠశాలల మౌలిక సదుపాయాల కల్పన పై క్షేత్రస్థాయిలో సంక్షేమ శాఖ అధికారులు పాఠశాలను సందర్శించి మరుగుదొడ్ల నిర్మాణం పై ప్రత్యేక శ్రద్ధ చూపించాలన్నారు. మిడ్ డే మీల్స్ తయారు చేసే సిబ్బందికి అవగాహన తప్పనిసరి ఉండాలన్నారు 15 ఫైనాన్స్ కమిషన్ వర్క్స్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ద్వారా పూర్తి చేయాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ద్వారా జిల్లాలో ఫీవర్ కేసులపై ప్రత్యేక డేటా సిద్ధం చేసుకుని అని అడుగు కేంద్రాలలో అన్ని రకాల మందులు స్టాక్ ఉంచుకోవాలని వ్యాధులు కాలాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రజల ఆరోగ్య పరిరక్షణ ధ్యేయంగా డెంగ్యూ మలేరియా జ్వరాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలన్నారు, పౌరసరఫరాల శాఖ ద్వారా సిఎంఆర్ డెలివరీ విషయంలో మిల్లర్లకు ప్రత్యేక ఆదేశాలు ఇస్తూ ఈనెల 27 లోపు పూర్తిచేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్, డీఎఫ్ఓ జోజి, ఆర్డీవోలు రమాదేవి, మహిపాల్ రెడ్డి, డిఆర్డిఓ శ్రీనివాసరావు, డి ఎం హెచ్ వో డాక్టర్ శ్రీరామ్, విద్యాశాఖ అధికారి రాధా కిషన్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, ఎస్సీ సంక్షేమ అధికారి విజయలక్ష్మి, మైనారిటీ సంక్షేమ అధికారి జమ్లా నాయక్ ,ఇంటర్మీడియట్ అధికారి మాధవి, జిల్లా పౌరసరఫరాధికారి నిత్యానంద్ ,హౌసింగ్ పీడీ మాణిక్యం, సంబంధిత ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేటలో కొత్త రేషన్ కార్డు ప్రొసిడెంట్ అందజేసిన మంత్రి, ఎమ్మెల్యే

**సిద్దిపేట :** కలెక్టరేట్ లో సిద్దిపేట శాసనసభ నియోజకవర్గ పరిధిలోని సిద్దిపేట అర్బన్ మండలం మరియు గజ్వేల్ శాసనసభ నియోజకవర్గ పరిధిలోని కొండపాక మండలానికి చెందిన లబ్ధిదారులకు. కొత్త రేషన్ కార్డు మంజూరు ప్రొసీడింగ్ లను సిద్దిపేట శాసనసభ్యుడు తన్నీరు హరీష్ రావుతో కలిసి రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, శిక్షణ మరియు గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె హైమావతి, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, దుబ్బాక శాసనసభ్యుడు కొత్త ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, జిల్లా అదనపు కలెక్టర్లు గరీమ అగ్రవాల్, అబ్దుల్ హమీద్, జిల్లా పౌరసరఫరాల అధికారి తనూజ, సిద్దిపేట అర్బన్, కొండపాక తాసిల్దారులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి కామెంట్లు: రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షల నూతన రేషన్ కార్డులను అందించాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం కాకుండా ప్రభుత్వానికి సంబంధించిన అన్ని రకాల పథకాలను పొందేందుకు అర్హత పొందుతారు. ప్రభుత్వ హామీ మేరకు రేషన్ కార్డు ఉన్నవారికి ఉచితంగా సన్న బియ్యం పంపిణీ జరుగుతుంది. ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుందని ఎవరు ఊహించలేదు ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న కానీ పేద ప్రజల కడుపు నింపేందుకు ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేపట్టింది. 9 వేల కోట్ల రూపాయలను సన్నబియ్యం పంపిణికి రాష్ట్ర వ్యాప్తంగా ఖర్చు చేసింది. గతంలో దొడ్డు బియ్యం పంపిణీ చేసినప్పుడు చాలామంది లబ్ధిదారులు వండుకొని తినకుండా అమ్మేవారు. కానీ ఇప్పుడు ప్రజలు ప్రభుత్వం సరఫరా చేసే సన్నబియ్యాన్ని సంతోషంగా తింటున్నారు.

నాణ్యమైన సన్న బియ్యం సరఫరా అయ్యేలా జిల్లా కలెక్టర్ ప్రత్యేక పర్యవేక్షణ చేయాలి. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను ప్రజా పాలన ద్వారా





నెరవేరుస్తున్నాము. 1970 సంవత్సరాల్లో ఇందిరమ్మ బీద ప్రజలకు అసైన్ భూములను పంపిణీ చేసింది. ఇండ్లను నిర్మించి ఇచ్చారు. వారి స్పూర్తితో 12 సంవత్సరాల క్రితం కూడా ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇచ్చాము. ప్రతి నియోజకవర్గంనకు 3500 ఇందిరమ్మ ఇండ్లను అందిస్తున్నాము. వాటిని మరింత పెంచడానికి ముఖ్యమంత్రి ని కోరడం జరిగింది. లబ్ధిదారులు త్వరగా ఇండ్లు నిర్మించుకోవాలి. 400 నుండి 600 చదరపు అడుగుల్లో మాత్రమే నిర్మించుకుంటే ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుంది. ఇండ్లు కట్టుకోవడానికి ఆర్థికంగా ఇబ్బంది ఉన్న లబ్ధిదారులకు స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా ముందస్తు రుణాలను అందిస్తున్నాము. బేస్మెంట్ వరకు ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు లక్ష రూపాయలు అందించడం జరిగింది. సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు కామెంట్స్: రేషన్ కార్డుల పంపిన నిరంతర ప్రక్రియప్రజల అవసరాలను బట్టి పంపిణి జరుగుతుంది. కొత్తగా కార్డులను పొందిన వారికీ ఈ నెల నుంచే సన్నబియ్యం పంపిణీ చేయాలి. రేషన్ కార్డుల ద్వారా పంపిణీ చేస్తున్న బియ్యంలో నూకలు ఎక్కువగా ఉండి అన్నం ముద్దగా అవుతుందని ఆరోపణలు వస్తున్నాయి. నాణ్యమైన బియ్యం సరఫరా చేసేలా ప్రభుత్వం పర్యవేక్షించాలి జిల్లా అభివృద్ధికి మంత్రి సహకరించాలి.

# వరంగల్‌లో 24 ఫ్లోర్లతో మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి

**వరంగల్ :** వరంగల్‌లో సామాన్యులకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం 24 అంతస్తుల మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిని నిర్మిస్తోంది. వరంగల్ సెంట్రల్ జైలు స్థలంలో రూ. 1,150 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఈ ఆస్పత్రి 2026 డిసెంబర్ నాటికి అందుబాటులోకి రానుంది. ఇందులో 2 వేల పడకలు ఉంటాయి. బోన్ మ్యారో నుంచి ప్లాస్టిక్ సర్జరీ వరకు అన్ని సేవలు ఉచితంగా లభించనున్నాయి. ఒకప్పుడు గవర్నమెంట్ హస్పిటల్ అంటే.. నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు అన్నట్లుండేవి పరిస్థితులు. అయితే ప్రభుత్వాల చొరవ వల్ల ఈ పరిస్థితి మారుతోంది. నేడు ప్రభుత్వ ఆస్పత్రుల్లో కూడా కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందుతున్నాయి. కొన్ని చోట్ల అధికారులు, వైద్యుల కృషి వల్ల ప్రైవేటు ఆస్పత్రిలో కన్నా మంచి సేవలు, సదుపాయాలు కలిగి ఉంటున్నాయి. ఈ క్రమంలో సామాన్యులకు మెరుగైన వైద్య సేవలు అందించడం కోసం ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సామాన్యుల కోసం ఏకంగా 24 అంతస్తుల మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిని అందుబాటులోకి తీసుకురాబోతుంది. తెలంగాణ ప్రభుత్వం సామాన్యులకు మెరుగైన వైద్యం అందించడం కోసం.. 24 అంతస్తుల మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిని నిర్మిస్తోన్న సంగతి తెలిసిందే. వరంగల్ సెంట్రల్ జైలు స్థలంలో నిర్మిస్తున్న ఈ మల్టీస్పెషాలిటీ ఆస్పత్రిని వచ్చే సంవత్సరం అనగా 2026, డిసెంబర్ నాటికి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని భావిస్తున్నారు. వచ్చే డిసెంబరు నెలాఖరులోపు ఈ ఆస్పత్రిలో వైద్య సేవలు ప్రారంభించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ క్రమంలో కొన్ని రోజుల క్రితం వరంగల్ కలెక్టర్ ఎంజీఎం ఆసుపత్రిలోని వివిధ వైద్య విభాగాధిపతులతో సమావేశం నిర్వహించారు. అనేక అంశాలపై చర్చించారుకొత్తగా నిర్మిస్తున్న మల్టీస్పెషాలిటీ ఆస్పత్రిలోని 24 అంతస్తులను.. వైద్య విభాగాల వారీగా కేటాయించారు. వేర్వేరు అంతస్తుల్లో.. వేర్వేరు వైద్య విభాగాలకు అవసరమైన ఏర్పాట్లు చేయడానికి ఏమేం కావాలో నివేదిక తయారు చేసి.. జులై నెలాఖరులోగా అందించాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు. అంతస్తుల వారిగా కేటాయింపులు ఇలా..

ముందుగా గ్రౌండ్ ఫ్లోర్ కింద బేస్మెంట్ ప్రాంతంలో మెడికల్ ఆంకాలజీ అనగా క్యాన్సర్ విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఆ తర్వాత గ్రౌండ్ ఫ్లోర్‌లో అత్యవసర విభాగం, వృద్ధుల ఓపీ సేవలు, ఐసీయూ, ఫార్మసీ, సీటీ స్కాన్, న్యూబర్న్, లేబర్, మెడికల్ ఐసీయూ, ఆర్ఐసీయూ, ట్రామా ఐసీయూ, ఎంఆర్ఐ, అల్ట్రాసౌండ్, మామోగ్రఫీ, జనరల్ సర్జరీ, కలర్ డాప్లర్, ఆర్థోపెడిక్ విభాగాలు రానున్నాయి.



1వ అంతస్తులో: ఈఎన్‌టీ, రుమటాలజీ, ఓపీ సేవలు, డెర్మటాలజీ, న్యూరోసర్జరీ, జనరల్ మెడిసిన్, ఎండోస్కోపి, జనరల్ సర్జరీ, ఎక్స్‌రే, డీఎస్ఏ, డెమో రూంలకు కేటాయించారు.

2వ అంతస్తులో: పిల్లల ఈఎస్ఆర్ అత్యవసర విభాగం, ఐసీయూ వార్డులు, నియోనాటల్ కేర్ యూనిట్‌కు కేటాయించారు.

3వ: ఐవీఎఫ్(సంతాన సాఫల్య కేంద్రం) వార్డు, ఆర్ఐసీయూ, ఆపరేషన్ థియేటర్లు (సుమారు 10 వరకు).

4వ: ఈఎన్‌టీ, గ్యాస్ట్రో ఎంటరాలజీ, ట్రాన్స్‌ప్లాంట్ ఐసీయూ, ఆపరేషన్ థియేటర్లు

5వ: డెంటల్ వార్డులు, బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్(బీఎంటీ) యూనిట్, జనరల్ సర్జికల్ డెమో, జనరల్ మెడిసిన్‌కు కేటాయించారు.

6వ: ఆర్థోపెడిక్, ఎమర్జెన్సీ వార్డు

7వ: ఎలక్ట్రికల్, ప్లంబింగ్ సేవలు

8వ: ఒబెసిటీ, గైనాకలజీ, ఈఎన్‌టీ, పీడియాట్రిక్ వార్డు,

9వ: మెడికల్ ఆంకాలజీ, శ్వాసకోశ వ్యాధులు, సర్జికల్ వార్డు

10వ: ప్లాస్టిక్ సర్జరీ, డెర్మటాలజీ

11వ: ఎండో క్రైనాలజీ, వృద్ధులు, రోగనిరోధక వ్యవస్థను కోల్పోయిన వారికి, మానసిక, డ్రగ్స్ అలవాటు బారినపడిన వారి చికిత్స వార్డులు.

12వ: సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ, మానసిక రోగులు, మెడికల్ వార్డు ఏర్పాటు చేయనున్నారు.

13, 14వ అంతస్తుల్లో: సెమీ, వీఐపీ ప్రైవేటు గదులు

15వ: బ్లడ్‌బ్యాంకు ఏర్పాటు చేయనున్నారు. మిగిలిన 9 అంతస్తుల్లో ఆయా వైద్య విభాగాల ఫ్యాకల్టీకి కేటాయించేలా ప్రణాళికలకు రూపొందించారు. ఈ నెలాఖరు వరకు.. ఎంజీఎంలోని అన్ని వైద్య విభాగాల ప్రొఫెసర్లుఅందించే నివేదిక ఆధారంగా మార్పులుచేర్పులు చేయిస్తామని ఈ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నోడల్ అధికారి తెలిపారు. ఈ ఆస్పత్రి అందుబాటులోకి వస్తే.. బోన్ మ్యారో నుంచి ప్లాస్టిక్ సర్జరీ వరకు అన్ని సేవలు ఒకే చోట.. అది కూడా ఉచితంగా ప్రజలకు అందుబాటులోకి రానున్నాయి.

అంతా ఒకే, అడ్రస్సే తేడా కొట్టింది.. ప్రియుడితో కలిసి అడ్డంగా దొరికేసిన మహిళ..వరంగల్ సెంట్రల్ జైలు స్థలంలో రూ. 1,150 కోట్ల వ్యయంతో నిర్మాణం మొదలుపెట్టిన ఈ ఆస్పత్రి నిర్మాణం దాదాపు పూర్తియింది. దీనిలో 2 వేల పడకలు అందుబాటులోకి రానున్నాయి. 2021 జూన్ 21న అప్పటి సీఎం కేసీఆర్ ఈ భవనానికి శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే. వచ్చే ఏడాది డిసెంబర్ చివరి నాటికి ఇది ప్రజలకు వైద్య సేవలు అందించనుంది.

# ఎన్నో జన్మలు ఎత్తిన తర్వాత గాని ఈ మానవ జన్మ సాధ్యం కాదు

**ఈ జన్మలోనే మోక్ష సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి**

**ముఖ్య అతిథి స్వామి తత్పదానందజీ పిలుపు**

**మరో లక్ష విరాళం అందజేసిన విశిష్ట ధర్మకర్త డా? టి.వి. రమణాకర్**

**హనుమకొండ :** గురుదేవులు చెప్పినట్లు మానవ జీవిత లక్ష్యం భగవత్ సాక్షాత్కారమేనని ఎన్నో జన్మలు ఎత్తిన తర్వాత గాని ఈ మానవ జన్మ సాధ్యం కాదని ఈ జన్మలోనే మోక్ష సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని హైదరాబాద్ రామకృష్ణ మఠం స్వామీజీ "తత్పదానంద మహారాజ్"పిలుపునిచ్చారు. శ్రీ రామకృష్ణ సేవాసమితి కేఎల్ఎన్ రెడ్డి కాలనీ హనుమకొండ యందు గురుదేవులు శ్రీరామకృష్ణ పరమహంస భక్తుల "సత్సంగ్" కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తత్పదానంద మహారాజ్ విచ్చేసి ప్రసంగించారు. జీవితంలో ప్రార్థన అనేది చాలా ముఖ్యమని ప్రతిరోజు ఉదయం లేవగానే కనీసం ఒక నిమిషం పాటైనా భగవంతుని గురించి ప్రార్థన చేయాలని భగవద్గీతలో బోధించినట్లు ఫలితాన్ని భగవంతునికే వదిలివేసి కర్మలు నిర్వహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సేవాసమితి అధ్యక్షులు కటంగూరి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రతి నెలలో 2వ శనివారం హనుమకొండ రామకృష్ణ ధ్యాన మందిర్ యందు సత్సంగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గురుదేవుల ఆశయానికి అనుగుణంగా నెలలో ఒక రోజు ఇంటికి దూరంగా పూర్తిగా సాధు సన్యాసులడ భక్తుల సమక్షంలో సాధన చేయడం జరుగుతుందని తెలిపారు. స్వామీజీ మార్గదర్శనంలో సూచనాత్మక ధ్యానాన్ని నిర్వహించడం జరిగింది శ్రీ శారద మాతృమండలి ఆధ్వర్యంలో సామూహిక "లలిత చాలీసా" మరియు భజనలు చేయడం జరిగింది. రామకృష్ణ వివేకానంద భావ ప్రచార పరిషత్ తెలంగాణ గౌరవ ప్రతినిధి సూర్య ప్రకాష్ గారు మాట్లాడుతూ భారత జాతీయ జీవనానికి "ఆధ్యాత్మిక చింతన" మూలమని ఆధ్యాత్మికతను వదిలివేస్తే దేశం తిరిగి బానిసత్వానికి వెళ్తునీదని, ఆధ్యాత్మికంగా ప్రతి వ్యక్తిని ఉన్నతంగా తయారు చేయడమే రామకృష్ణ సేవా సమితుల ప్రధాన కర్తవ్యమని వివరించారు . ఈ కార్యక్రమానికి హాజరైన ప్రముఖ కవి, న్యాయవాది ఏరువాక జయశంకర్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులలో దేశభక్తి, జాతీయత భావనలను కల్పించాలని తెలియజేశారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి బృందావన్ అపార్ట్మెంట్ వాస్తవ్యులు మరియు సేవాసమితి విశిష్ట ధర్మకర్త డా? టి.వి. రమణాకర్ గారు భగవాన్ శ్రీరామకృష్ణ ధ్యాన మందిర నిర్మాణానికి మరో లక్ష రూపాయల విరాళం వారి ఉదార ధాతృత్వానికి నిదర్శనం.

## మెదక్ పట్టణ బ్రహ్మణోత్తములు రాజు శర్మ, శ్రీనివాస్ శర్మ లను

పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ ఇఫ్కో డైరెక్టర్ యం. దేవేందర్ రెడ్డి...



**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, జూలై 22(అక్షర రేఖా న్యూస్):** మెదక్ పట్టణ బ్రహ్మణోత్తములు వైద్య రాజు శర్మ, శ్రీనివాస్ శర్మ ల తండ్రి వైద్య మాణిక్ రావు ఇటీవల అనారోగ్యంతో పరమపదించారు. మంగళవారం ద్వాదశ దిన కర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ డైరెక్టర్ ఎం దేవేందర్ రెడ్డి హాజరై రాజు శర్మ, శ్రీనివాస్ శర్మలను పరామర్శించారు. కీర్తిశేషులు మాణిక్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వీరితోపాటు నాయకులు లింగారెడ్డి, కాశీనాథ్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లావుడ్య వారి సీత్లా భవాని ఉత్సవాలు

భోజ్య తండాలో పండుగ వేడుకలు



**తరిగోప్పుల బీ జనగామ జిల్లా ( అక్షర రేఖ ) జూలై : 22** తరిగోప్పుల మండల కేంద్రంలోని బోజ్య తండాలో లంబాడి గిరిజనులు ఎంతో పవిత్రంగా జరుపుకునే పండుగ సిత్లా భవాని వేడుక. గిరిజన సంప్రదాయంలో లంబాడీలు చేసుకునే తోలి పండుగ కూడా, ప్రకృతినీ ఆరాధిస్తూ, పంటలను, పశుసంపద, ఆయురారోగ్యాలను ప్రసాదించాలని వేడుకుంటారు. ఈ పండుగ బోనాల ఒకే కాలంలో రావడం గమనార్హం. వర్షాకాలంలో రక రకాల అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. కాబట్టి అటు హిందువులు, ఇటు లంబాడి గిరిజనులు తమ తమ గ్రామ దేవతలకు బోనాలు ఎత్తి పూజించి మొక్కులు చెల్లించుకుంటు ఆ వ్యాధుల బారిన పడకుండా కాపాడమని వేడుకుంటారు. సీత్లా భవాని కలరా వంటి మహమ్మరులు ప్రబలకుండా కాపాడుతుందని బంజారాల నమ్మకం. తండాలో ఉన్న పశువులు, గొర్లు, మేకలు, కోళ్ళు, పశుసంపద పెరగాలని దూడలకు పాలు సరిపోను ఉండాలని, తమ పశువులకు గడ్డి బాగా దొరకాలని, క్రూరమృగాల బారిన పడకుండా కాపాడమని, అటవీ సంపద తరగకుండదని, సీత్లా తల్లీ మొక్కులు తీర్చుకుంటారు. ఈ పండగను వివిధ తండాల్లో ప్రజలు, పెద్ద మనుషులంతా కలిసి ఆషాఢ మాసంలో ఒక మంగళవారం ఎంచుకొని సీత్లా భవాని ఉత్సవాలు జరుపుకుంటారు. ప్రతి సంవత్సరం ఒక మంగళవారం మాత్రమే జరుపుకోవడం వీరికి ఆనవాయితీ. ఈ కార్యక్రమంలో భోజ్యా తండా గ్రామ ప్రజలు పెద్దలు, మహిళలు, చిన్న పిల్లలు, పండగ ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు.

## బీసీల రిజర్వేషన్లు అమలు కాకుండా కుట్రలు చేస్తున్న కాంగ్రెస్, బీజేపీ పార్టీలు

**తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**

**హైదరాబాద్ :** బీసీల రిజర్వేషన్లు అమలు కాకుండా కాంగ్రెస్, బీజేపీ రెండు జాతీయ పార్టీలు కుట్ర చేస్తున్నాయని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. మంగళవారం తెలుగు యూనివర్సిటీ వద్ద కవిత మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును శాసనసభ, మండలిలో ఆమోదించి రాష్ట్ర ప్రభుత్వం పంపిందని.. కానీ రిజర్వేషన్‌లకు మతం రంగు పులిమి రాష్ట్రపతి వద్దకు కేంద్ర ప్రభుత్వం పంపలేదని చెప్పుకొచ్చారు ఎమ్మెల్సీ కవిత.తెలంగాణలో బీజేపీకి ఓట్లు రావని తెలిసే, ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు రిజర్వేషన్ల బిల్లు తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చలేమని మాట్లాడారని ఎమ్మెల్సీ కవిత గుర్తుచేశారు. ఉత్తరాది రాష్ట్రాల్లో 50 శాతానికి పైగా రిజర్వేషన్లు అమలు చేస్తూ, దక్షిణాది రాష్ట్రాల్లో న్యాయపరమైన సమస్యలు అంటూ దాటవేస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇప్పటికి 50 సార్లకు పైగా ఢిల్లీ వెళ్లారని.. కానీ రిజర్వేషన్లపై ప్రధానమంత్రి నరేంద్రమోదీపై ఒత్తిడి ఎందుకు తీసుకురావడం లేదని ప్రశ్నించారు. అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి, 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో కెవిట్ పిటీషన్ వేసి, రిజర్వేషన్లపై ఆర్డినెన్ తీసుకొచ్చి, చట్టబద్ధత కల్పించాలని ఎమ్మెల్సీ కవిత కోరారు.

## విజయ డైరీని అభివృద్ధి చేయాలి మంత్రి తుమ్మల

**ఖమ్మం :** నగరంలోని విజయ డైరీ ని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంగళవారం నాడు సందర్శించారు. మంత్రి మాట్లాడుతూ ఈ డైరీ 50 ఏళ్ల కృత నాటిది. ఏ క్షణాన కూలుతుందో తెలియదు. డ్రింకింగ్ వాటర్ కూడా త్వరగా ఇవ్వాలి. చుట్టూ పక్కల డ్రైన్ లో నీరు ఇక్కడికి వస్తున్నాయి. ఖమ్మం మధ్యలో ఇంత చిల్లరగా ఉండకూడదు. కబ్జాకు గురికాకుండా చూడాలి. ఏమి చేస్తే విజయ డైరీ బాగుపడుతుంది చూడండని అన్నారు. ఇప్పటికీ ఇప్పటి ఇపుడే కూల్చడం అసాధ్యం కానీ,జాగ్రత్త అవసరం. జిల్లాలో పంట పండుతుంది కానీ పాడి పడిపోతుంది. యూరియా తో పాలు తయారు చేసే పరిస్థితి. అశ్వరావు పేటలో అటువంటి కేంద్రాలు కూడా ఉన్నాయి. ఇంతకు ముందు పెద్దల వద్ద పాలు దొరికేవి. ఇపుడు పేదల వద్ద పాలు దొరుకుతున్నాయి. మాలాంటి వాళ్ళంతా అప్పనంగా కల్తీ తింటూ త్రాగుతున్నాము. అధికారులు మనస్సు పెట్టీ పనీ చేయమని కోరుతున్న. ఇంటికో గేద స్థాయికి ఎదిగాం. జిల్లాలో ఉన్న ప్రతి కేంద్రాన్ని అభివృద్ధి చేసుకోవాలి. కరీంనగర్ జిల్లాలో విజయ డైరీ బాగుంది. అక్కడ బాగుంది ఇక్కడ ఎందుకు అభివృద్ధి కావడం లేదు. పాడి రైతుకు ఒక్కసారి నమ్మకం పోతే రాదు. ఇది పేదల కార్యక్రమం. ఇక్కడ నిర్మాణాలు ఎపుడు జరిగాయో తెలియదు కానీ కోల్పోతున్నాయని అన్నారు.

## పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో రేషన్ కార్డులు ఇచ్చిన పాపాన పోలేదు

**పెద్దపల్లి** పట్టణంలోని నందన గార్డెన్స్ లో పెద్దపల్లి నియోజకవర్గం వ్యాప్తంగా 4847 మంది నూతన రేషన్ కార్డులను పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో చాలా కాలం తర్వాత ప్రజా ప్రభుత్వం రేషన్ కార్డులు పంపిణీ చేస్తుందని తెలిపారు. గత ప్రభుత్వంలో ప్రజలు రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకొని, ఆఫీసుల చుట్టూ తిరిగి కాళ్ల చెప్పులు అరిగి అలిసిపోయారే తప్ప వారికి ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని అన్నారు. ప్రజా ప్రభుత్వం దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో 4,847 కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం జరుగుతుందని అందులో అనుసంధానం చేస్తూ 24 వేల 770 మందికి లబ్ధి చేకూరుతుందని అన్నారు.

Printed, Published & Owned by V. SAI KRISHNAREDDY, Printed at SAI KRISHNA PRINTERS, Door No. 7-7-86/1, Near Collector Chowk, Adilabad (T.S) 504001 Published at H.No. 1-2-125/1, Pithruchaya Nilayam, Shanti Nagar, Adilabad-504001 (T.S) Editor: V. SAI KRISHNA REDDY, RNINO. TELTEL/2012/44706, CELL:7073352171, Email: akshararekhadaily@gmail.com